

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్థాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -159 పేజీలు - 8 వెల ₹03/- బుధవారం 16 సెప్టెంబర్ 2026

యూపీఐ బాదుడు!



రూ. 2వేలు దాటితేయూపీఐ లావాదేవీలపై

త్వరలో చార్జీల వసూలుకు కేంద్రం సన్నద్ధం

బ్యాంకర్లతో కమిటీ ఏర్పాటు



న్యూఢిల్లీ ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):- యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిగే పలు డిజిటల్ చెల్లింపులపై ఇప్పటివరకు ఉన్న ఉచిత విధానానికి మోడీ సర్కార్ స్వస్తి చెప్పాలని నిర్ణయించింది. రూ.2,000 కంటే తక్కువ మొత్తంలో జరిగే లావాదేవీలకు ఎటువంటి చార్జీలు ఉండవని చెబుతున్నప్పటికీ.. అంతకంటే ఎక్కువ మొత్తంలో జరిగే వ్యాపార చెల్లింపులపై (పీ2ఎం), మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) లేదా ప్రాసెసింగ్ **మిగతా 2లో...**

నాడు.. వినియోగదారులపై ఎలాంటి భారాలు పడవంటూ జీఎస్టీని తెరపైకి తెస్తున్నప్పుడు మోడీ సర్కార్ బుకాయించింది. అంతా ఉత్పత్తి చేసే కంపెనీ యాజమాన్యమే భరిస్తుందనటంతో దేశ ప్రజలు గుడ్డిగా నమ్మారు. కానీ జరిగిందేంటీ..? యాజమాన్యంతో కేంద్రం లాలూచీ పడింది. జీఎస్టీ భారమంతా వినియోగదారుని నెత్తిన రుద్దేసింది. అచ్చం అదే విధంగా ఇప్పుడు యూపీఐ లావాదేవీలపైనా కేంద్రం ఇలాంటి ఎత్తుగడే వేస్తున్నది. డిజిటల్ చెల్లింపుల రూపంలో వేలకోట్ల లావాదేవీలు జరుగుతుండడంతో.. వినియోగదారులను బాదేసి ఖజానా నింపుకుందామనే ఆలోచన చేసింది. ఉపాధి, ఆదాయాల్లేక నానా ఇబ్బందులు పడుతున్న జనాన్ని పీల్చిపిప్పి చేసేలా చార్జీల భారాన్ని అమల్లోకి తేనున్నది. మరోవైపు ఈ నిర్ణయం అమెరికా ఒత్తిడి మేరకే చేపడుతున్నట్టు స్పష్టమవుతోంది.


2029 నాటికి అందరికీ ఇళ్లు

గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

2027 మార్చి నాటికి 5.52 లక్షల గృహాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశం

ఉచిత ఇళ్ల స్థలాల కోసం పారదర్శక విధానం అమలు చేయాలని సూచన

కేంద్ర సహకారంతో రాష్ట్రంలో పారిశ్రామిక టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు ప్రణాళిక



అమరావతి ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన గృహాన్ని అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 'హౌసింగ్ ఫర్ ఆల్' కార్యక్రమాన్ని సాచురేషన్ విధానంలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. **మిగతా 2లో...**

ఏపీలో స్థానిక ఎన్నికలకు వేగంగా అడుగులు..

ఈనెల 22న ఓటర్ల జాబితా


41 పట్టణ స్థానిక సంస్థలకు ఓటర్ల జాబితాల రూపకల్పనకు ఆదేశాలు

ఈ నెల 22న తుది ఓటర్ల జాబితాలను ప్రచురించనున్న ఎన్నికల సంఘం

2026 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయించిన ఎస్ఈసీ

ఇటీవలే 59 మున్సిపాలిటీలకు కూడా ఇదే తరహా నోటిఫికేషన్ జారీ

2లో.



పరస్పర సున్నితత్వం పాటించాలి

: జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ



శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాలు పరస్పరం ఆందోళనలను అర్థం **మిగతా 2లో...**

(ఏపీపీఎస్సీ) 892 పోస్టుల నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు భారీ ఊరట..

892 పోస్టుల భర్తీ.. గ్రూప్-1 సహా నోటిఫికేషన్ల విడుదల!

గ్రూప్-1లో 163 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

11 డిప్యూటీ కలెక్టర్లు, 36 డీఎస్పీ ఉద్యోగాల భర్తీ



అమరావతి ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఉద్యోగార్థులకు బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. రాష్ట్రంలోని 20 విభిన్న ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న మొత్తం 892 పోస్టుల భర్తీకి అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగానే కీలకమైన గ్రూప్-1 సర్వీసులలో 163 పోస్టులు సహా వివిధ విభాగాల్లో **మిగతా 2లో...**

22ఏపై నేడు సీఎం కీలక ప్రకటన

అసెంబ్లీలో ప్రసంగించనున్న రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం పది గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. సెక్షన్ 22ఏ అంశంపై చర్చ కొనసాగుతుందని అసెంబ్లీ కార్యదర్శి రేండ్ల తిరుపతి మంగళవారం తెలిపారు. 22ఏ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం చర్చను ప్రారంభించిన విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్చార్డీలో మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. 22ఏ అంశం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరుపై **మిగతా 2లో...**

5 లక్షల ఇళ్లు మంజూరు

తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ కానుక..

అదనంగా 5 లక్షల ఇళ్లు మంజూరు

ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్ల కేటాయింపు

తెలంగాణకు 2 లక్షల ఇళ్లు

ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రయోజనం

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హులకు ఇళ్ల నిర్మాణానికి అవకాశం

త్వరలో జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపిక



2లో.

ధ్వజారోహణంతో మొదలైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు..





పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేసిన వేదపండితులు

కుటుంబ సభ్యులతో కలిసి పిచ్చేసిన చంద్రబాబు

రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం

తిరుమల ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం సాయంత్రం ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.వారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్చార్డీలో మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. 22ఏ అంశం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరుపై **2లో...**

మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం



గుండెపోటుతో ఆళ్ల నాని మృతి

1969లో ఏలూరులో జన్మించిన ఆళ్ల నాని

గత ఏడాది వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాని

ఏలూరు ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విశాఖలోని తన నివాసంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు విడిచారు. ఆయన ఆకస్మిక మృతి వార్త ఏలూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలను, పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆళ్ల నాని వయసు 56 సంవత్సరాలు. 1969లో ఏలూరులోని శనివారపుపేటలో జన్మించారు.**మిగతా 2లో...**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

యూపీఐ బాదుడు!

మొదటిపేజీ తరువాయి

చార్జీలను ప్రవేశపెట్టేందుకు చట్టపరమైన మార్గం సుగమం చేస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి పార్లమెంటులో ఇటీవల 'టాక్సేషన్ అండ్ అదర్ లాస్ (అమెండ్‌మెంట్) బిల్లు-2026' ద్వారా 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007'లోని సెక్షన్ 10ఎకు సవరణ చేశారు. దీని ప్రకారం రూ.2,000 వరకు చేసే యూపీఐ, రూపే డెబిట్ కార్డ్ చెల్లింపులకు ఎలాంటి చార్జీలు వర్తించవు. అయితే ఈ పరిమితిని దాటిన వ్యాపార లావాదేవీలపై చార్జీలు విధించేందుకు వెసులుబాటు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, వివిధ సంఘాల ప్రతినిధులతో కూడిన 22 మంది సభ్యుల 'యూపీఐ అండ్ సర్వీసెస్ స్టీరింగ్ కమిటీ' త్వరలోనే సమావేశమై తుది నిర్ణయం తీసుకోనుందని ఆర్థిక శాఖ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం దేశంలో 55 కోట్లకు పైగా ప్రజలు యూపీఐని ఉపయోగిస్తున్నారు. జులై 2026 ఒక్క నెలలోనే ఏకంగా 2,366 కోట్ల లావాదేవీలు జరిగి రూ. 29.9 లక్షల కోట్ల విలువైన బదిలీలు నమోదయ్యాయి.

ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోదీ : కాంగ్రెస్

రూ.2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై ఫీజులు లేదా ఎండీఆర్ విధించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్శబ్దంగా మార్గం సుగమం చేసిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా పేమెంట్ కంపెనీల ఒత్తిడికి తలొగ్గి ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌లోని జీరో ఎండీఆర్ విధానాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. యూపీఐ లావాదేవీల పరిమాణం పరంగా రూ.2,000 దాటినవి కేవలం 5 శాతమే అయినప్పటికీ.. మొత్తం లావాదేవీల విలువలో అవి దాదాపు 65 శాతం వాటాను కలిగి ఉన్నాయని రాహుల్ గాంధీ వెల్లడించారు. వినియోగదారుల నుంచి నేరుగా చార్జీలు వసూలు చేయకపోయినా.. వ్యాపారులు ఈ భారాన్ని చివరికి పెరిగిన ధరల రూపంలో సాధారణ ప్రజల పైనే రుద్దుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పెద్ద నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందని, ఇప్పుడు డిజిటల్ చెల్లింపుల పన్ను పేరుతో ప్రజల పొదుపును హరిస్తున్నారని మండిపడ్డారు. రూ.5,000 లావాదేవీలపై రూ.25, రూ.10,000 లావాదేవీలపై రూ.50 వరకు అదనపు భారం పడే అవకాశం ఉందన్నారు. ద్రవ్యోల్బణంతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించక పోగా మోదీ ప్రభుత్వం ప్రజల జేబులు ఖాళీ చేయడానికి కొత్త మార్గాలను వెతుకుతోందని ధ్వజమెత్తారు. భవిష్యత్తులో ఏదైనా ఎండీఆర్ వర్తిస్తే అది కేవలం నిర్దిష్ట వర్గానికి చెందిన పెద్ద వ్యాపార లావాదేవీలపై మాత్రమే ఉంటుందని.. వినియోగదారులు నేరుగా ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని మంత్రి సీతారామన్ పేర్కొన్నారు.

గూగుల్‌పే, ఫోన్‌పేకు భారీగా లబ్ధి

భారతదేశపు యూపీఐ మార్కెట్‌లోనూ అమెరికా సంస్థలైన గూగుల్ పే, వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫోన్‌పే ఇప్పటికే 80 శాతానికి పైగా లావాదేవీలను నియంత్రిస్తున్నాయి. ఏ ఒక్క యాప్ కూడా 30 శాతానికి మించి మార్కెట్ వాటా కలిగి ఉండకూడదన్న ఎన్‌పీసీఐ నిబంధనను కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దీంతో ఈ నిబంధన అమలును ప్రభుత్వం డిసెంబర్ 2026 వరకు వాయిదా వేస్తూ వచ్చింది. దీనికితోడు డేటా లోకలైజేషన్ నిబంధనలను కూడా అమెరికా కంపెనీలు తప్పుబడుతున్నాయి.భారత ప్రజాధనంతో నిర్మితమైన డిజిటల్ మౌలిక సదుపాయాలలో విదేశీ కంపెనీలు ఇంతటి ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నప్పటికీ.. అమెరికా మాత్రం తమ వీసా, మాస్టర్‌కార్డ్ కంపెనీల లాభాల కోసం భారత్‌పై ఒత్తిడి పెంచుతూనే ఉంది. అమెరికా వాణిజ్య ఒత్తిళ్లకు తలొగ్గి ఉచిత సేవలకు స్వస్తి పలకడం లేదా నిబంధనలను సడలించడం భారత డిజిటల్ సార్వభౌమత్వానికి మంచిది కాదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా ఒత్తిళ్లకు కాకుండా భారత వినియోగదారులు, వ్యాపారులు, బ్యాంకులు, ఎన్‌పీసీఐ ప్రయోజనాలను కాపాడేలా కేంద్ర విధానాలు ఉండాలని సూచిస్తున్నారు.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి

రూ.2,000 దాటితే 0.4 శాతం చార్జీలు

గరిష్టంగా రూ.300 వరకు వసూలు

భారతదేశంలో కోట్లాది మంది వినియోగిస్తున్న యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పటివరకు పూర్తిగా ఉచితంగా కొనసాగుతున్న యూపీఐ లావాదేవీల విధానంలో కీలక మార్పులు చేస్తూ ఎన్‌పీసీఐ మంగళవారం ఒక సర్క్యులర్ జారీ చేసింది. దీని ప్రకారం రూ.2,000 కంటే ఎక్కువ మొత్తంలో జరిగే వ్యాపార చెల్లింపులపై 0.4 శాతం మేర మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వర్తించనుంది. ఈ కొత్త నిబంధనలు వచ్చే నెల అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్నాయి. రూ.2,000 దాటిన వ్యక్తి నుంచి వ్యాపారికి (పీ2ఎం) చెల్లింపులపై మాత్రమే ఎండీఆర్ చార్జీలు వర్తిస్తాయని ఎన్‌పీసీఐ తెలిపింది. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే (పీ2పీ) లావాదేవీలపై చార్జీలుండవు.
యూపీఐ క్యూఆర్ కోడ్‌ల ద్వారా నెలకు రూ.1 లక్ష వరకు టర్నోవర్ కలిగిన చిన్న వ్యాపారులకు ఈ చార్జీల నుంచి పూర్తి మినహాయింపునిచ్చారు. అలాగే రూ.2,000 లోపు ఉండే అన్ని వ్యాపార చెల్లింపులు, రూపే డెబిట్ కార్డ్ లావాదేవీలు కూడా యథావిధిగా ఉచితంగానే జరగనున్నాయి. ఒకవేళ లావాదేవీల విలువ రూ.75,000 లేదా అంతకంటే ఎక్కువగా ఉంటే ఎండీఆర్‌ను గరిష్టంగా రూ.300కు పరిమితం చేశారు. కొన్ని ప్రత్యేక రంగాలకు భిన్నమైన విధానాన్ని ప్రకటించారు. రైల్వేలు, టెలికాం, ఇన్సూరెన్స్, ఇంధన రంగాలు, వ్యవసాయ ముడి సరుకులకు సంబంధించి రూ.2,000 దాటిన లావాదేవీలపై శాతం లెక్క కాకుండా కేవలం రూ.5 ఎండీఆర్ వసూలు చేస్తారు. అలాగే మ్యూచువల్ ఫండ్స్, సెక్యూరిటీస్, స్టాక్ బ్రోకర్ల చెల్లింపులకు గరిష్టంగా రూ.300 వరకు పరిమితం చేస్తూ కేవలం 0.02 శాతం మాత్రమే ఎండీఆర్ విధించనున్నారు. వసూలైన ఎండీఆర్‌లో 5 శాతాన్ని చిన్న వ్యాపారుల్లో డిజిటల్ సేవలను మరింత విస్తరించేందుకు ప్రత్యేక నిధిగా కేటాయించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

22ఏపై నేడు సీఎం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

చర్చ జరిగినట్లు తెలిసింది. 22ఏ నిషేధిత జాబితా వల్ల సామాన్య ప్రజలకు కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసే అవకాశమున్నది. ఉద్దేశపూర్వకంగానే ప్రజల భూములు, ఆస్తులను 22ఏ పరిధిలో చేర్చినట్లు ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం అసెంబ్లీలో స్పందించే అవకాశమున్నది. ప్రతిపక్షాలకు సమాధానం చెప్తారని తెలుస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడతారు, ఏం ప్రకటన చేస్తారనే దానిపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. 22ఏ వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఏమైనా ఉపశమనం కలుగుతుందా?అన్నదాని కోసం ఎదురుచూస్తున్నారు. ఇంకోవైపు ధరణి పోర్టల్‌లో లోపాల వల్ల బీఆర్ఎస్ హయాంలో భారీగా భూదందాలు జరిగాయనే దానిపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వివరించనున్నట్లు తెలిసింది. ముఖ్యంగా మాజీమంత్రి హరీశ్‌రావు, అతని మామ భూబదలాయింపులను ప్రోత్సహించిన అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించనున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ నేతల అక్రమ భూదందాలపై విచారణకు అదేశించే అవకాశం లేకపోలేదని తెలుస్తున్నది. ఇప్పటికే ధరణి అక్రమాలపై సెట్ దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ధరణిపై ప్రభుత్వం ఫోరెన్సిక్ ఆడిట్‌ను నిర్వహించింది. ఆ నివేదికను ఇంకా బహిర్గతం చేయలేదు. దీనిపైనా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చే అవకాశముందని తెలిసింది. దీంతో అందరి చూపు బుధవారం జరిగే అసెంబ్లీ సమావేశాలపైనే ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. 22ఏ అంశంపై చర్చ ముగిసిన అనంతరం ఎల్‌నినో ప్రభావంపై లఘు చర్చ ఉంటుందని అసెంబ్లీ కార్యదర్శి తిరుపతి తెలిపారు

ఏపీలో స్థానిక ఎన్నికలకు వేగంగా అడుగులు..

అమరావతి ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును వేగవంతం చేసింది. మున్సిపల్ ఎన్నికలను పూర్తి చేసే దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తాజాగా 41 పట్టణ స్థానిక సంస్థలకు ఫోటో ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని ఆదేశిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నోటిఫికేషన్ పరిధిలో రాష్ట్రంలోని 12 మున్సిపల్ కార్పొరేషన్లు, 29 మున్సిపాలిటీలు మరియు నగర్ పంచాయతీలు ఉన్నాయి. ఈ సంస్థలన్నింటికీ ఓటర్ల జాబితాలను రూపొందించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఎస్ఈసీ ఆదేశించింది. అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన తాజా ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ఈ జాబితాలను తయారు చేయనున్నారు.
2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా (ుబుఖశ్రీఱటఎఱఅస్త్ర ఱఘ్ఘ్వ) ఎస్ఈసీ నిర్ణయించింది. ఈ తేదీ నాటికి ఓటు హక్కు పొందిన వారి పేర్లతో జాబితాలను సిద్ధం చేస్తారు. ఈ ప్రక్రియను పూర్తి చేసి, తుది ఓటర్ల జాబితాలను ఈ నెల 22న ప్రచురించనున్నట్లు ఎన్నికల సంఘం తన నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొంది.ఇటీవలే మరో 59 మున్సిపాలిటీలలో ఓటర్ల జాబితాల తయారీకి కూడా ఎస్ఈసీ ఇదే తరహాలో నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. తాజా నోటిఫికేషన్‌తో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ మరింత వేగం పుంజుకుంది. వరుస నోటిఫికేషన్ల నేపథ్యంలో త్వరలోనే రాష్ట్రంలో పురపాలక ఎన్నికల నగారా మోగనుందని స్పష్టమవుతోంది.

మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

మొదటిపేజీ తరువాయి

ఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజీలో ఇంటర్మీడియట్, ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బీకామ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆళ్ల నాని, 2004లో తొలిసారిగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2009లో కూడా కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2013లో కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి వైసీపీలో చేరారు. 2017లో వైసీపీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం డిప్యూటీ సీఎంగా.. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. గత ఎన్నికల తర్వాత వైసీపీని వీడిన ఆయన 2025 ఏప్రిల్ లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆళ్ల నాని మృతి పట్ల ఏపీకి చెందిన రాజకీయ నేతలు సంతాపం ప్రకటిస్తున్నారు. ఏలూరులో ఆయన భౌతికకాయాన్ని దర్శించుకునేందుకు అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

5 లక్షల ఇళ్లు మంజూరు

ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్ల కేటాయింపు ,తెలంగాణకు 2 లక్షల ఇళ్లు

అమరావతి ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-

ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద తెలుగు రాష్ట్రాలకు అదనంగా మరో 5 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఇప్పటికే కేటాయించిన ఇళ్లకు అదనంగా ఈ ఇళ్లను అందించనుంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షలు, తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించింది.ఈ నిర్ణయంతో రెండు రాష్ట్రాల్లోని ఇళ్లు లేని పేద కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హత ఉన్న కుటుంబాలు సొంతింటి నిర్మాణానికి కేంద్రం అందించే సాయాన్ని పొందే అవకాశం ఉంటుంది.ఇప్పటికే తెలుగు రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద భారీగా ఇళ్లను కేటాయించిన కేంద్రం.. తాజాగా మరో 5 లక్షల ఇళ్లకు ఆమోదం తెలిపింది. కొత్త కేటాయింపులతో మరింత మంది నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరే అవకాశం ఉంది.త్వరలో జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది. అర్హతలు, ఎంపిక విధానం, లబ్ధిదారుల జాబితాకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నారు. అర్హత ఉన్న కుటుంబాలు ప్రభుత్వ ప్రకటనలపై దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

2029 నాటికి అందరికీ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని గడువు నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు ఆ శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్), పీఎం జన్ మన్ వంటి వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణ పనులను వచ్చే నెలలోగా గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో 1.5 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. డిసెంబరు 2026 నాటికి 2.05 లక్షల ఇళు ్ల, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారుల గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు.
రాష్ట్రంలో పీఎంఏవై 1.0, 2.0, పీఎం జన్ మన్ పథకాల కింద మొత్తం 18.72 లక్షల ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 13.20 లక్షలు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో 16.11 లక్షల ఇళ్లకు గాను 11.31 లక్షలు, ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గాను 1.88 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు.

ఉచిత ఇళ్ల స్థలాలపై ప్రత్యేక కార్యాచరణ

ఇంటి స్థలం లేని అర్హులైన కుటుంబాలను కచ్చితంగా గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖలతో పాటు ఆర్టీజీఎస్ నుంచి డేటాను అనుసంధానం చేసి, డూప్లికేషన్ లేకుండా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రాథమిక జాబితాలు ప్రచురించి, అభ్యంతరాలు స్వీకరించి, పారదర్శకంగా పరిష్కరించిన తర్వాతే తుది జాబితాలను ఖరారు చేయాలని స్పష్టం చేశారు.
ఇప్పటికే ఉన్న లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరాన్ని బట్టి 2 లేదా 3 సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని నిర్దేశించారు. కుప్పం నియోజకవర్గంలో సాచురేషన్ విధానంలో గృహ నిర్మాణం చేపట్టాలని ప్రత్యేకంగా ఆదేశించారు.

పారిశ్రామిక టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు ప్రణాళిక

రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలను పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పారిశ్రామిక టౌన్‌షిప్‌లను నిర్మించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. శ్రీసిటీ సహా ఇతర పారిశ్రామిక ప్రాంతాల్లో ఈ టౌన్‌షిప్‌ల ఏర్పాటు ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ)తో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.
2027 డిసెంబరు నాటికి మరో 75 వేల కొత్త గృహాలు మంజూరయ్యేలా, 1.5 లక్షల ఇళ్లను పైప్‌లైన్‌లో ఉంచేలా చూడాలని, ఇందుకు అవసరమైన నిధుల కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

ధ్వజారోహణంతో మొదలైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు..

మొదటిపేజీ తరువాయి



ఈ రెండు ప్రధాన ఘట్టాలతో తిరుమల గిరులు గోవింద నామస్మరణతో మార్మోగాయి.బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచికగా, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారి సమక్షంలో పండితుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేశారు. ఈ ధ్వజారోహణం ద్వారా సకల దేవతలను, అష్టదిక్పాలకులను, సకల జీవరాశులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం సంప్రదాయం. ఈ కార్యక్రమంతో తొమ్మిది రోజుల ఉత్సవాలకు వైభవంగా తెరలేచింది.మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని పాటించారు. సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్నారు. సీఎం వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రహ్మణి ఉన్నారు.సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ముందుగా బేడి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత పట్టువస్త్రాలను తలపై ఉంచుకుని, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారికి వస్త్రాలు సమర్పించారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి అర్చకస్వాములు వేదాశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇతర నేతలు, అధికారులు ఉన్నాయి. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ కూడా ఈ సందర్భంగా ఆలయంలో కనిపించారు.

కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే.. కానీ,

: మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు.
"పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు.రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు.
కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నేతలు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.

(ఏపీపీఎస్సీ) 892 పోస్టుల నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి

ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తిగల అభ్యర్థులు నిబంధనలు పరిశీలించి అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

నోటిఫికేషన్ల ప్రకారం పోస్టుల వివరాలు:

గ్రూప్-1 సర్వీసులు (163 పోస్టులు): 11 డిప్యూటీ కలెక్టర్లు, 36 డీఎస్పీ (సివిల్), 3డీఎస్పీ (కమ్యూనికేషన్స్), 14 టాక్స్ సర్వీసెస్ అసిస్టెంట్ కమిషనర్లు, 35 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు (ణఱూ), 15 డిప్యూటీ రిజిస్ట్రార్లు, 12 మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2, 14 డిస్ట్రిక్ట్/డివిజనల్ ఫైర్ ఆఫీసర్లు, 14 అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ల పోస్టులతో పాటు ఇతర ఉన్నత పోస్టులు ఉన్నాయి.
ఇతర ముఖ్య శాఖల్లో ఖాళీలు: అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు (196), హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 (73), హార్టికల్చర్ ఆఫీసర్లు (37), పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఎనలిస్ట్ గ్రేడ్-2 (18), ఏపీ అసెంబ్లీ రిపోర్టర్లు (11), ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్, ఫోరెన్సిక్ సైన్స్ తదితర పోస్టులు భర్తీ కానున్నాయి.

దరఖాస్తు గడువు .. ముఖ్య సమాచారం:

గ్రూప్-1 దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 6 నుండి ప్రారంభమై అక్టోబర్ 27 వరకు కొనసాగనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు నిబంధనలు, విద్యార్హతలు, వయోపరిమితికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని శ్రీకాకుళం అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకుని గడువులోగా అప్లై చేసుకోవచ్చని బోర్డు తెలిపింది.

పరస్పర సున్నితత్వం పాటించాలి

మొదటిపేజీ తరువాయి

చేసుకుని, సున్నితత్వంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది.ఈ భేటీకి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు. "పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం" అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు సాగాలని ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారత్‌కు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు.మరోవైపు, ఈ సమావేశంపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని, భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు.భారత్.. చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.

దౌర్జన్యంగా పట్టా భూములపై కబ్జా

చెలరేగిపోతున్న ఆక్రమణదారులు

కబ్జాకోరులతో రెవెన్యూ అధికారులు చట్టా పట్టాల్

సొంత ఆస్తులకు,యజమానులకు రక్షణ కరువు

ఆస్తులను కొల్లగొడుతున్నవారికే పోలీసుల ఒత్తాసు

వెబ్‌ల్యాండ్‌లో రికార్డులు తారుమారు

తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిక



అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):
పట్టా భూములను కొంతమంది దౌర్జన్యంగా కబ్జా చేశారని బాధితులు వాపోయారు. అనంతపురం నగరంలో హక్కు కలిగిన భూములను ఆక్రమించేందుకు ఆక్రమాదారులు చెలరేగిపోతున్నారు. ఇదే అదునుగా రెవిన్యూ అధికారుల అండదండలతో కబ్జాకోరులు రెచ్చిపోతున్నారు. కొన్న భూమిని ఏళ్ల తరబడి అనుభవంలో ఉన్నప్పటికీ కూడా సొంత ఆస్తులకు వాటితో పాటు హక్కుదారులైన యజమానులకు రక్షణ లేకుండా పోతోందని వారు మండిపడ్డారు. వాటితోపాటు తమ పేర్లు పై హక్కు కలిగి ఉన్న భూములను కొందరు దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, తమకు తెలియకుండానే భూమి వివరాలను వెబ్‌ల్యాండ్‌లో మార్చి నమోదు చేశారని బిందెల కాలనీకి చెందిన బాధితులు చెప్పారు.తమ వద్ద భూమికి సంబంధించిన పత్రాలు ఉన్నప్పటికీ అధికారులు సైతం కబ్జాకోరులకే వత్తాసు పలుకుతూ వారికి సైతం రికార్డులను తారుమారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు మంగళవారం ప్రెస్ క్లబ్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు శూన్యం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టౌన్ సర్వే నంబర్ 75లో డైక్లాట్ ప్రకారం హక్కులు కలిగిన కమతం వెంకటసుబ్బన్న, మంచినీళ్ల మంగమ్మ, కాశినేని ఇందిరమ్మలకు చెందిన భూమిలో ఎకరా భూమి విక్రయమైందని, అనంతరం 1976లో బుల్లె ఎర్రిస్వామి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. 75, 189-3 సర్వే నంబర్లలో 1980లో వేసిన ప్లాట్లను కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకుని సుమారు 24 ఏళ్లుగా అక్కడే జీవిస్తున్నామని చెప్పారు. అయితే తమకు తెలియకుండా ఏకుల రత్నమ్మ, హరికృష్ణ చితంబరిదొర, మురళి మోహన్ తదితరులు అప్పటి తహసీల్దార్, వీఆర్వోలతో కుమ్మక్కై సర్వే నంబర్ 75ను 75-4గా మార్చి వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. గత మూడేళ్లుగా భూమి తమదేనంటూ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి

వెబ్‌ల్యాండ్‌లో నమోదైన వివరాలపై విచారణ జరపాలి

తమ సమస్యపై అర్బన్ తహసీల్దార్‌ను పలుమార్లు కలిసినా అప్పటి తహసీల్దార్ శ్రీధర్‌మూర్తి వద్దకు వెళ్లాలని చెబుతున్నారని బాధితులు పేర్కొన్నారు. ఇటీవల సర్వేకు వచ్చిన మండల సర్వేయర్ శ్రీనివాస్ నాయక్‌కు భూమికి సంబంధించిన పూర్వాపరాలు, ఆధారాలు అందించినప్పటికీ తమకు న్యాయం జరగలేదని



ఆరోపించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి భూమి పూర్వాపరాలను సమగ్రంగా పరిశీలించి, వెబ్‌ల్యాండ్‌లో నమోదైన వివరాలపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయకపోతే గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బాధితులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు గోవిందు, అత్తర్ మైనుద్దీన్, గాజుల జయమ్మ, జరీనా, సురేష్, నాగప్ప, మహబూబ్‌బాషా, హాజీఅలి, కృష్ణమూర్తి, గిరీష్, అంజి, ఏరుకుల సుంకమ్మ, వెంకటాద్రి, షేక్ భాను, షేక్ రహమతుల్లా, పద్మావతి, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలే .. టార్గెట్

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

రూ.40 లక్షల విలువైన వెండి ఆభరణాలు స్వాధీనం

ఏపీ, కర్ణాటకలో 9 ఆలయాల్లో చోరీలు

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైమ్, సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):
దేవాలయాలను టార్గెట్‌గా చేసుకుని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అనంతపురం జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.40 లక్షల విలువైన 21 కిలోల వెండి ఆభరణాలతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడించారు. కల్యాణదుర్గం రూరల్ పోలీసుల పరిధిలోని రాంపురం మారెమ్మ దేవాలయంలో ఇటీవల జరిగిన చోరీ దర్యాప్తులో ముఠా గుట్టు రట్టయింది. అనంతపురం నగరానికి చెందిన సాయికుమార్, చాంద్‌భాషా ఇద్దరూ వాహనాలకు వాటర్ సర్వీసింగ్ చేస్తూ జీవనం సాగించేవారు. వీరికి శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుండప్పగారి సుధ పరిచయం కావడంతో ముగ్గురూ కలిసి చోరీలకు పాల్పడినట్లు





పోలీసులు గుర్తించారు. వ్యసనాలకు అలవాటు పడటంతో వచ్చిన ఆదాయం సరిపోక దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు ఎస్పీ తెలిపారు.ముఠా సభ్యులు ముందుగా ఆలయాలను రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడేవారని పోలీసులు గుర్తించారు. చోరీ చేసిన సమయంలో ఆధారాలు లభించకుండా సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, విలువైన వెండి ఆభరణాలను అపహరించడం వీరి పద్ధతిగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు 9 దేవాలయాలను టార్గెట్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.రాంపురం మారెమ్మ దేవాలయంలో చోరీ ఘటన అనంతరం పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముఠా కదలికలపై దృష్టి సారించారు. పక్కా సమాచారంతో కల్యాణదుర్గం రూరల్ పరిధిలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా వరుస ఆలయ చోరీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నిందితులపై గతంలోనే ఐదు కేసులు ఉన్నట్లు ఎస్పీ జగదీష్ తెలిపారు. ఆలయాలను టార్గెట్‌గా చేసుకుని వరుసగా చోరీలకు పాల్పడుతున్న ముఠాను చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఆలయాల వద్ద భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

హైదరాబాద్ గోల్డ్ కప్ ఫుట్‌బాల్ విజేతగా కర్నూలు లక్ష్య జట్టు

ఫైనల్లో హైదరాబాద్ క్లబ్‌పై 42 గోల్స్ తేడాతో ఘన విజయం

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 14)
హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించిన హైదరాబాద్ గోల్డ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో కర్నూలుకు చెందిన లక్ష్య ఫుట్‌బాల్ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది. టోర్నమెంట్‌లో మొత్తం 12 జట్లు పాల్గొనగా, ఫైనల్ పోరులో హైదరాబాద్ క్లబ్‌ను లక్ష్య జట్టు 42 గోల్స్ తేడాతో ఓడించి గోల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది.
లక్ష్య జట్టు తరఫున అరుణ రెండు గోల్స్, రేణుక రెండు గోల్స్ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం ప్రదర్శించిన లక్ష్య క్రీడాకారులు అద్భుత ఆటతీరుతో విజయం సాధించారు.
విజేతల అభినందన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుట్‌బాల్ సెక్రటరీ పాల్గుణ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ



సందర్భంగా మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో ఫుట్‌బాల్ క్రీడలో పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడా స్ఫూర్తితో బాలికలు ఫుట్‌బాల్‌లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు.
ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ కూడా క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన ఫుట్‌బాల్ క్రీడను క్రమశిక్షణతో అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.లక్ష్య జట్టు విజయం సాధించేందుకు కృషి చేసిన మహిళల ఫుట్‌బాల్ కోచ్ కె. బ్రహ్మ కుమార్, భాగ్యమను నరసింహలను నాగపురి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ గోల్డ్ కప్‌లో లక్ష్య జట్టు సాధించిన ఈ విజయం క్రీడాకారులు, కోచ్‌లు, లక్ష్య కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది.

వినాయక చవితి వేడుకల్లో ఎస్వీ విజయ మనోహరి

గణనాథునికి ప్రత్యేక పూజలు..

ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 15)
నగరంలోని 4వ వార్డు కుమ్మరి వీధి నాలుగు రస్తాల సమీపంలో శ్రీ బాల వీరాంజనేయ స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని విగ్రహం వద్ద నిర్వహించిన వినాయక చవితి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి పాల్గొన్నారు. ఆమెతో పాటు ఎస్వీ జనక్ రెడ్డి, ఎస్వీ శ్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి కథ (శమంతకోపాఖ్యానం) ఉపన్యాసం,





దీపోత్సవం, మహా మంగళహారతి కార్యక్రమాల్లో వారు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సర్వవిజయాలు కలగాలని ఈ సందర్భంగా వారు ప్రార్థించారు. కార్యక్రమంలో శ్రీ బాల వీరాంజనేయ స్వామి సేవా సంఘం సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రేణిగుంట పాంచాలి నగర్ లో గణపతి మహోత్సవం...

ఓంకార గణపతి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు...

రేణిగుంట సెప్టెంబర్:15(రిపబ్లిక్ న్యూస్)
రేణిగుంట పరిధిలోని పాంచాలి నగర్ 6వ వీధిలో 'ఓంకార గణపతి యూత్' ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాల నుంచి వినాయక చవితి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా, ఈ ఏడాది కూడా వినాయక మండపాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో స్థాపించారు. ఈ వేడుకల సందర్భంగా నిర్వాహకులు ప్రతిరోజూ ప్రత్యేక సేవా కార్యక్రమాలను చేపట్టారు.



ఇందులో భాగంగా సెప్టెంబర్ 15న జగదాంబ అమ్మ టీమ్ మరియు హంస చికెన్ షాప్ సౌజన్యంతో, సెప్టెంబర్ 16న ఎమ్. శ్రీనివాసులు, సెప్టెంబర్ 17న సుబ్బమ్మ, సెప్టెంబర్ 18న పాండు సర్, అలాగే సెప్టెంబర్ 19న విక్రమ్‌సరి ఆధ్వర్యంలోని తపస్య స్కూల్ సహకారంతో విశేష అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతరం సెప్టెంబర్ 20న సాయంత్రం 3:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు స్వామివారి నిమజ్జన మహోత్సవం జరగనుంది. నిమజ్జనం సమయంలో లడ్డూ వేలం పాటతో పాటు లక్కీ డ్రా విజేతల ప్రకటన, లడ్డూ మరియు వెండి నాణెం విజేతలను వెల్లడించనున్నారు. ఈ పోటీల కోసం 1 కేజీ లడ్డూ కూపన్ ధర 216/- గాను, 10 గ్రాముల వెండి నాణెం కూపన్ ధర 516/- గాను నిర్ణయించారు. ఈ ఉత్సవాల నిర్వహణలో యూత్ ప్రెసిడెంట్ ఎమ్. చరణ్ నేతృత్వంలో సభ్యులు మహేష్, యుగంధర్, చెన్నకేశవులు, హేమాద్రి, టి. చరణ్, భార్గవ్, హేమంత్, కార్తీక్, హరి, సాయి, సోల వెంకటేష్ సాయి, వెంకట రమణ, వంశీ, మధన్, అర్జున్, భాను, వినీత్, మహీధర్ తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు.

రేణిగుంట పట్టణం లో వైభవంగా వినాయక చవితి వేడుకలు...





రేణిగుంట సెప్టెంబర్ :15(రిపబ్లిక్ న్యూస్)పర్వతాల గంగమ్మ గుడి నందు మొదటిసారి వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. గణపతి యూత్ అసోసియేషన్ ఖుషి బబ్లు ముఖ్య అతిథులను ఆహ్వానించారు.పర్వతాల గంగమ్మ గుడి ఆలయ చైర్మన్ రవీంద్ర, ఆలయ కార్యదర్శి కృష్ణమూర్తి, ట్రెజరర్ లక్ష్మమ్మ, ఆలయ సలహాదారి రామ తులసి, వీరు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.కాణిపాకం వినాయక బాబు (మధు), సుబ్రమణ్యం ఆచారి, కోటి,నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితిని పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి వేదమంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా చిన్నారుల్లో ప్రతిభను ప్రోత్సహించేలా వివిధ పోటీలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనగా, విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. పోటీల సందర్భంగా చిన్నారుల సందడి, ఉత్సాహంతో కార్యక్రమ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.వినాయకుడి దర్శనానికి స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులను అభినందించారు.వినాయక చవితి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు చిన్నారుల కోసం నిర్వహించిన పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు, స్థానికులు సహకరించారు. భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్, ఖుషి, బబ్లు, శ్రావణ్, మోక్షి, లక్కీ, గణి, దేవ, మిధున్, గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వైస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్
వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ఈరోజు కోయిలకుంట్ల పట్టణంలోని వి ఆర్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం కార్యక్రమానికి హాజరై కొద్ది రోజులలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక ప్రణాళిక ప్రకారం పోటీ చేసే అన్ని స్థానాలలో విజయం సాధించి టీడీపీ పార్టీ కి గట్టి పోటీ ఇవ్వాలని ఇందుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాటసాని అభిమానులు పాల్గొన్నారు.



దీక్ష విరమించిన జంతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీపన గండ్ల శ్రీనివాసులు

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్
గత 3 రోజులుగా గోమాతల రక్షణ గురించి వాటి బాగోగుల గురించి, గోవుల సంరక్షణ గురించి
ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వద్ద గత మూడు రోజులుగా నిరసన దీక్ష చేపట్టిన జంతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈపనగండ్ల శ్రీనివాసులు మంగళవారం తమ దీక్షను విరమించారు. మున్సిపల్ కమిషనర్ కిశోర్ ఆయనకు పండ్ల రసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.రెండు నెలల్లోపు గోమాతల సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ కిషోర్ హామీ ఇవ్వడంతో శ్రీనివాసులు దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆనంద్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీపన గండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ నోరులేని మూగ జీవిలైన గోమాతలు,లేగ దూడలు బసవన్నలు ఆహారం కోసం రోడ్లపై తిరుగుతూ ఆక్సిడెంట్ లకు గురి అవుతున్నాయి అని, ఆకలితో ఎంతో విషాపూరితం ఐన ప్లాస్టిక్ పేపర్స్ తింటూ జబ్బుల బారిన పడుతున్నాయని ఇది చూడలేని నేను చాలా సార్లు మున్సిపల్ అధికారులకు, పోలీస్ అధికారులకు పిర్యాదు చేశానని కానీ వారు ఈ విషయం లో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విధిలేని పరిస్థితులల్లో తాను ఇలా దీక్షకు కూర్చున్నానని తన దీక్షకు స్పందించి 2 నెలల లోపు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ కిషోర్ కు జంతు ప్రేమికుల తరుపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని, తన దీక్షకు సహకరించిన, సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నానని జంతు సంరక్షణ జిల్లా అధ్యక్షులు వీపన గండ్ల శ్రీనివాసులు తెలిపారు.



అన్ని గ్రామ పంచాయతీలలో డ్రాఫ్ట్ పబ్లికేషన్

ఎమ్ పి డి ఓ నర్జహాన్



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్
నేడు ఆళ్లగడ్డ మండలంలో ని 17 గ్రామ పంచాయతీలలోని 10 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన పోలీస్ స్టేషన్లో డ్రాఫ్ట్ పబ్లికేషన్ అన్ని గ్రామ పంచాయతీలలో చేయడం జరిగినది. అలాగే తాసిల్దార్ ఆఫీస్ నందు మరియు మండల పరిషత్ కార్యాలయంలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగినది.ఎమ్ పి టీ సి పోలీస్ స్టేషన్ పై ఏమైనా అభ్యంతరాలు, సూచనలు, సలహాల కొరకు అన్ని రాజకీయ పార్టీలతో రేపటి దినం ఉదయం 11.00 గంటలకు ఎమ్ పి డి ఓ ఆఫీస్ నందు సమావేశం ఏర్పాటు చేశామని ఎమ్ పి డి ఓ నర్జహాన్ తెలిపారు.

శిల్పా నేచర్ హోమ్స్ లో లోకేశ్వరి మాతాజీ ప్రవచనం.





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ పట్టణ శివారులో కొత్తగ వెలసినఅహోబిలం శిల్పానేచర్ హోమ్స్ నందు గణేశఉత్సవాలసందర్భంగామొదటి రోజు ప్రవచన కార్యక్రమంఅహోబిలం ఈస్కాన్ సంస్థకు చెందిన లోకేశ్వరి మాతాజీ భక్త బృందం తో విచ్చేసి గణేశుని చరిత్ర గురించి ఎన్నో కొత్తవిషయాలు తెలియ జేశారు.ప్రవచనం విన్న వారికి దానికి సంభందించిన విషయాలలో పోటీలు నిర్వహించారు.ఈ పోటీలోగెలిచిన ఆరాధ్య, ప్రజ్వల్ లకు బహుమతి ప్రదానం చేశారు.భారకట్ట , చిన్న పిల్లల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చినట్లు కార్యక్రమనిర్వాహక కమిటీ అధ్యక్షులు డాక్టర్,సి రామ గోపాల్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్య క్రమశీలో ఆళ్లగడ్డ తాలూకా సీనియర్ పాత్రికేయులు కె.పి.వి.సుబ్బారావు, నాగేంద్ర ప్రసాద్,నరసింహ, శేఖర్ రెడ్డి,టెంట్ హౌస్ కుమార్, ఫర్టిలైజర్ లక్ష్మి రెడ్డి, సుధ. మాధురి, ఉషా తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్ మండలంలో ఎస్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ

47 ప్రభుత్వ, 19 ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం



ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు జిల్లాఓర్వకల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల నిర్వహణకు సంబంధించి మండల స్థాయిలో నోటిఫికేషన్ జారీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి జి. ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ను విడుదల చేశారు.ఓర్వకల్ మండల పరిధిలో మొత్తం 47 ప్రభుత్వ పాఠశాలలు, 19 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలలకు సంబంధించి ఎస్ఎంసీ ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.
ఈ కార్యక్రమంలో సిఆర్పీ ఎల్లయ్య, ఎంఐఎస్ సులోచన, డీటీపీ సంజమ్మ పాల్గొన్నారు. పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలి - ఈగల్ టీం



బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):-
ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నంద్యాల జిల్లా ఈగల్ టీం సభ్యులు ప్రసాద్, మనోహర్ సూచించారు. మంగళ వారం బండి ఆత్మకూరు పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ శివలింగం, సిబ్బంది రఫీతో కలిసి మండలంలోని కాకునూరు గ్రామంలో ప్రజలకు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు గంజాయి బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. వీటి దుష్ప్రభావాలతో తలెత్తే అనారోగ్య సమస్యలను తెలియజేస్తూ వాటి వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియచేయడం జరిగింది. మత్తు పదార్థాలు అయినటువంటి డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి యువతలో అవగాహన పెంచడానికి పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఈగల్ టీం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి సమాచారం ఏదైనా ఉంటే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని ఈగల్ టీం వారు కోరారు. ప్రజలు ఇలాంటి అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కరువు ఛాయల్లో శింగనమల

రైతులను ఆదుకోవాలి -సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన



శింగనమల వ్యవసాయం, సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):ఎల్నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులతో శింగనమల నియోజకవర్గంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన తెలిపారు. మంగళవారం పార్టీ నాయకులు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి పంటల పరిస్థితిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వేమన మాట్లాడుతూ బుక్కరాయసముద్రం, నార్పల, శింగనమల మండలాల్లో వర్షాలు లేక వేరుశనగ, కంది, ఆముదం, చీని, అరటి తదితర పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. సాగు కోసం రైతులు పెట్టిన పెట్టుబడులు చేతికందకపోగా అప్పుల భారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేకపోవడంతోపాటు బోర్లలోనూ నీరు అందుబాటులో లేక పంటలను కాపాడుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పంట నష్టం చేపట్టి నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు రూ.30 వేల చొప్పున పంట నష్టపరిహారం అందించాలని కోరారు. రాయలసీమలో మరోసారి కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో బుక్కరాయసముద్రం, నార్పల, శింగనమల మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచితంగా విత్తనాలు, పశువులకు మేత, తాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు బ్యాంకులు, ప్రైవేటు వ్యక్తుల నుంచి తీసుకున్న అప్పుల వసూళ్లను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. కరువు ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పరుశురాముడు, సుజాతమ్మ, యమన్న తదితరులు పాల్గొన్నారు.

హిందీ భాషను గౌరవిద్దాం.. ప్రోత్సహిద్దాం!

దేవనకొండ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు -స్పీచ్‌లు, దోహేలు, కథలు, పాటలతో ఆకట్టుకున్న విద్యార్థులు



దేవనకొండ, సెప్టెంబర్ 15(ప్రజా రిపబ్లిక్ న్యూస్):-
దేవనకొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.హిందీ భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ దివస్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.1949 సెప్టెంబర్ 14న హిందీని భారతరాజభాషగా ఆమోదించిన సందర్భంగా ఈ రోజును నిర్వహిస్తామని పేర్కొన్నారు.దేశ ప్రజలను అనుసంధానం చేసే భాషల్లో హిందీకి ప్రత్యేక స్థానం ఉందని ఉపాధ్యాయులు తెలిపారు.హిందీ భాషను చదవడం, రాయడం, మాట్లాడడం ద్వారా భాషపై పట్టు పెంచుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హిందీ దివస్ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంప్రధానోపాధ్యాయులు హిందీ భాష ప్రాధాన్యతపై ప్రసంగించారు.ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు కూడా హిందీ భాష గొప్పతనాన్ని వివరిస్తూ ప్రసంగాలు చేశారు.హిందీ భాష సాహిత్యం, సంస్కృతిలో తనదైన ప్రత్యేకతను కలిగి ఉందని వివరించారు.భాషను నేర్చుకోవడంతో పాటు దాని పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లోపాల్గొన్నారు.పలువురు విద్యార్థులు హిందీ దివస్‌పై ప్రసంగాలు చేశారు. మరికొందరు విద్యార్థులు హిందీ దోహేలను చక్కగా వినిపించారు.హిందీ కథలను చెప్పి తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు.విద్యార్థులు హిందీ పాటలను ఆలపిస్తూ సందడి చేశారు. హిందీ పాటలకు నృత్యాలు చేసి అందరినీ అలరించారు. విద్యార్థుల ప్రతిభను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. హిందీపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. హిందీతో పాటు అన్ని భారతీయ భాషలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.భాషలు దేశ ఐక్యతకు వారధులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రసంగాలు, దోహేలు, కథలు, పాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి.పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలకు ఉపాధ్యాయులు ప్రశంసలు కురిపించారు. హిందీభాషను దైనందిన జీవితంలో మరింతగా ఉపయోగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.చివరగా హిందీ భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఉపాధ్యాయులు సూచించారు.ఈ కార్యక్రమంతో పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు ఘనంగా ముగిశాయి.

శాంతిరాం కళాశాలలో ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం

నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం.

పాణ్యం, ప్రతినిధి సెప్టెంబర్ 15, ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్థానిక మండలంలోని శాంతిరాం ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మిద్దె శాంతిరాముడుహాజరయ్యారు,సందర్భంగా కొన్ని మాటలు మాట్లాడే అవకాశం రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. అన్నారు భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15వ తేదీన ఇంజనీర్ల దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఈ రోజు భారతదేశానికి గొప్ప ఇంజనీర్ అయిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం.
విశ్వేశ్వరయ్య 1861 సెప్టెంబర్ 15న జన్మించారు. ఆయన చిన్నప్పటి నుంచే కష్టపడి చదివి గొప్ప ఇంజనీర్‌గా ఎదిగారు. దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. ఆనకట్టలు, నీటిపారుదల, వరద నియంత్రణ వంటి రంగాల్లో ఆయన గొప్ప సేవలు అందించారు.
ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1955లో భారతరత్న పురస్కారాన్ని అందించింది.
మన చుట్టూ ఉన్న ప్రతి అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఉంటుంది. మనం ఉపయోగించే రోడ్లు, వంతెనలు, భవనాలు, రైళ్లు, విద్యుత్ వ్యవస్థలు, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు వంటి వాటి అభివృద్ధిలో ఇంజనీర్ల కృషి ఎంతో ఉంది.ఈ రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా



అభివృద్ధి చెందుతోంది. కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, అంతరిక్ష పరిశోధనలు, కంప్యూటర్ టెక్నాలజీ వంటి కొత్త రంగాల్లో ఇంజనీర్లు అనేక ఆవిష్కరణలు చేస్తున్నారు.
ఇంజనీర్ కావాలనుకునే విద్యార్థులు కష్టపడి చదవడంతో పాటు కొత్త విషయాలు నేర్చుకోవాలి. సమస్యలను పరిష్కరించే ఆలోచనా శక్తిని పెంచుకోవాలి. ముఖ్యంగా నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలి.విశ్వేశ్వరయ్య జీవితం మనందరికీ ఒక మంచి పాఠం. ఆయనలాగే మన జ్ఞానాన్ని మన కుటుంబం కోసం మాత్రమే కాకుండా సమాజం మరియు



దేశ అభివృద్ధి కోసం ఉపయోగించాలి.ఈ సందర్భంగా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఇంజనీర్‌కు నా హృదయపూర్వక ఇంజనీర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.జ్ఞానాన్ని ఆవిష్కరణగా మార్చి, ఆవిష్కరణలను దేశ అభివృద్ధికి ఉపయోగించడమే నిజమైన ఇంజనీర్ లక్ష్యం.మనమందరం మంచి విద్యను అభ్యసించి, మంచి పౌరులుగా ఎదిగి, మన దేశ అభివృద్ధికి మన వంతు కృషి చేద్దాం. అన్నారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

వైద్య విద్యతో పాటు మానవత్వం, సేవాభావం అలవర్చుకోవాలి

ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్‌లో కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ సూచన







కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 15)
వైద్య విద్య విద్యార్థులకు కేవలం ఒక వృత్తిని మాత్రమే కాకుండా గొప్ప జీవిత లక్ష్యాన్ని, సమాజానికి సేవ చేసే అవకాశాన్ని అందిస్తుందని అడిషనల్ డీఎంఈ, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ అన్నారు. 202627 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. చిట్టి నరసమ్మ నూతన విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు. వైద్య వృత్తిలో జ్ఞానంతో పాటు మానవత్వం, సేవాభావం, నైతిక విలువలు ఎంతో ముఖ్యమని తెలిపారు.“మీ చేతుల్లో భవిష్యత్తులో ఎన్నో ప్రాణాల బాధ్యత ఉంటుంది. అందుకే ఈరోజు నుంచే మంచి విద్యార్థులుగా మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యత కలిగిన మంచి మనుషులుగా ఎదగడానికి కృషి చేయాలి” అని సూచించారు. రోగి తమ వద్దకు వచ్చినప్పుడు కేవలం వ్యాధిని మాత్రమే చూడకుండా, ఒక మనిషిగా చూడాలని అన్నారు. జ్ఞానానికి మానవత్వం తోడైతేనే సంపూర్ణ వైద్యులుగా ఎదగగలరని పేర్కొన్నారు.
మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర అధ్యయనం, పరిశీలనా దృక్పథం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కర్నూలు మెడికల్ కాలేజీకి ఉన్న ఘనమైన చరిత్ర, వైద్య రంగంలో సాధించిన ప్రత్యేక గుర్తింపును నూతన విద్యార్థులు మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.
ఓరియెంటేషన్‌లో భాగంగా కళాశాలలోని వివిధ విభాగాలు, బోధనా విధానం, విద్యా ప్రణాళిక, పరీక్షా విధానం, విద్యార్థుల క్రమశిక్షణ, కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా, ఇతర సౌకర్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం ద్వారా నూతన విద్యార్థులకు వైద్య విద్యపై స్పష్టమైన అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన వైద్యులుగా ఎదగాలనే స్ఫూర్తిని కల్పించారు.
కార్యక్రమంలో క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సీ.ఎస్.కె. ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ డా. హరిచరణ్, డా. శ్రీరాములు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. నాగేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు డా. బ్రహ్మాజీ మాస్టర్, డా. రాజేష్, డా. ఎలిజిబెత్ రాణి, డా. బాలేశ్వరి, డా. కిరణ్మయి, డా. నాగజ్యోతి, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు డా. మాధవి శ్యామల, డా. రాజయ్య, డా. ఉమ, డా. రాధిక, డా. అరుణ, డా. చక్రపాణి, డా. ప్రవీణ, డా. రవి నాయక్, డా. శరణ్య తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):
వయోవృద్ధుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు జి.అర్చన తెలిపారు. సోమవారం అనంతపురంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీని ఆమెకు పరిచయం చేశారు. రాష్ట్ర కమిటీ ముఖ్య సలహాదారు డి.గోవిందరాజులు నూతన కమిటీ సభ్యులతో కలిసి సహాయ సంచాలకురాలిని కలిశారు.
ఈ సందర్భంగా డి.గోవిందరాజులు మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ సంఘం తరఫున అందించే విన్నపాలను అధికారులు సానుకూలంగా స్వీకరించి,



ప్రభుత్వపరంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు శాఖ, సంఘం సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.జి.అర్చన మాట్లాడుతూ వయోవృద్ధుల హక్కులు, బాధ్యతలపై కుటుంబ సభ్యులు, పిల్లల్లో అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వృద్ధులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హక్కులు అందేలా చర్యలు చేపడతామని, వారి సమస్యల పరిష్కారంలో అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటరమణ, కార్యదర్శి జి.తిప్పేస్వామి, కార్యవర్గ సభ్యులు కె.సత్యనారాయణ, టి.వి.రెడ్డి, అల్తాఫ్, సిబ్బంది పి.విజయలక్ష్మి, హర్షిణి, భాష, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజంలో నిజాయితీ ప్రజా సమస్యలే లక్ష్యం

"మావీ" న్యూస్ లోగో ఆవిష్కరణ

పాత్రికేయులు బాధ్యతాయుతంగా పనిచేయాలి-ఎస్పీ జగదీష్ ఐపీఎస్



అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్): ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా మరో మీడియా సంస్థ తన ప్రయాణాన్ని ప్రారంభించింది. అనంతపురంలో మావీ న్యూస్ (మావీ న్యూస్) లోగోను జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత్రికేయులు నికార్సయిన జర్నలిజం వైపు నిజాయితీగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటిని వెలుగులోకి తీసుకురావడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.

సమాజానికి ఉపయోగపడే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

నిజాన్ని ప్రజల ముందుకు తీసుకురావడంలో మీడియా పాత్ర కీలకమని, సమాజానికి ఉపయోగపడే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ సూచించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, వాస్తవాల ఆధారంగా వార్తలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మావీ న్యూస్ నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపటి రమణజినేయులు, ఏపీఎంఎస్‌డీపీజేఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడు ప్రకాష్, పలువురు పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వసనీయమైన వార్తలను అందించేందుకు కృషి చేస్తాం

ఈ సందర్భంగా మావీ న్యూస్ సీఈఓ , ఏపీబీజేఏ జిల్లా అధ్యక్షుడు బి. మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ నిజాయితీ, బాధ్యతాయుతమైన జర్నలిజం, ప్రజా సమస్యలే లక్ష్యంగా మావీ న్యూస్ తన ప్రస్థానాన్ని ప్రారంభిస్తోందన్నారు. జర్నలిస్ట్ సోదరులు, మీడియా మిత్రులు, పాత్రికేయుల ఆదరణ, ఆశీస్సులు, సహకారం అందించాలని కోరారు. ప్రజల సమస్యలకు వేదికగా నిలుస్తూ విశ్వసనీయమైన వార్తలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మోక్ష గణపతి ఆలయంలో విశేష పూజలు



చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్ మండలంలోని పంచాయతీ కేంద్రం శెట్టిపేట లో గల మోక్ష గణపతి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు వినాయక చవితిని పురస్కరించుకుని ఆలయ నిర్మాణ దాత మాదిరాజు లక్ష్మణరాజు పతిరాజు దంపతులు ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు జరిగాయి వేద పండితుల ఆధ్వర్యంలో ఘనపయ్యకు తొలి పూజ చేసి విశేష అభిషేకాలు పూజలు జరిగాయి ఆ తర్వాత 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చుట్టుపక్కల గ్రామాలలో స్వామి వారు ఊరేగారు ఇందులో భాగంగా ఆలయంలో తయారు చేయబడ్డ లడ్డుకు మంచి గిరాకీ ఏర్పడింది వేలంపాటలో రెడ్డి రూ 1,49,116లు కుడుముల హారాన్ని వసంతపల్లి సురేష్ 32 వేలకు పాడి దక్కించుకున్నారు. ఈ ప్రాంతం వారే కాకుండా చుట్టుపక్కల వారు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు నిర్వాహకులు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

వినాయకునికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్.





రైల్వే కోడూరు సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్.రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు గ్రామంలో వెలసిన విజ్ఞేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు వినాయక చవితి పండుగ సందర్భంగా సోమవారం రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ మరియు టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డిలు గ్రామానికి విచ్చేసి అక్కడ గణనాధునికి ఘనంగా పూజలు నిర్వహించారు,అంతేకాకుండా,ప్రజలకు ఆ విగ్నేశ్వరుని,ముక్కోటి దేవతలు ఆశీస్సులు కలిగి ఉండాలని గణనాధుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రజలకు చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అన్నారు, గ్రామం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,గొడవలకు తావు లేకుండా సోదరా భావంతో, ప్రేమ అనురాగంతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు గ్రామ ప్రజలతో ఆప్యాయంగా పలకరించి అందరితో కలిసి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు గ్రామస్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముక్కు వారి పల్లి అరుంధతి వాడ ప్రజల ఆహ్వానం అరుంధతి వాడలో వెలసిన బొజ్జ గణపయ్యను, ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్, యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, సందర్భంగా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ ఆ గణనాధుని ఆశీస్సులు మీ అందరికీ ఎల్లవేళలా ఉండాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు అలాగే నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని వేడుకుంటున్నాను అన్నారు,

ఆర్ ఏ ఆర్ ఎస్ నుంచి కలెక్టరేట్ తరలింపు, నూనెపల్లె మార్కెట్ యార్డులో టీడీపీ కార్యాలయానికి

భూకేటాయింపు రద్దుకు అఖిలపక్షం డిమాండ్

నంద్యాల నడిగడ్డలో పోస్టుకార్డు ఉద్యమానికి ప్రజలు, రైతులు, యువత మద్దతు

నంద్యాల సెప్టెంబర్ 15(రిపబ్లిక్ న్యూస్): నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను వెంటనే తరలించాలని, నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరాల స్థలాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కేటాయించడాన్ని రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్ష ఐక్యవేదిక చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి నంద్యాల నడిగడ్డ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ నిర్ణయాలను ప్రభుత్వం పునఃపరిశీలించాలని కోరుతూ మంగళవారం నంద్యాల నడిగడ్డలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రజలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ, దాదాపు 125 ఏళ్ల చరిత్ర కలిగిన ఆర్ ఏ ఆర్ ఎస్ నంద్యాల ప్రాంత వ్యవసాయ పరిశోధనకు కీలకమైన సంస్థ అని అన్నారు. రైతుల ప్రయోజనాలు, వ్యవసాయ పరిశోధన, నూతన సాంకేతికతల అభివృద్ధికి ఉపయోగపడాల్సిన ఆర్ వి ఏ ఆర్ ఎస్ ప్రాంగణంలో తాత్కాలిక కలెక్టరేట్ కొనసాగించడం వల్ల పరిశోధనా కార్యకలాపాలకు విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.“ ఆర్ ఏ ఆర్ ఎస్ ను పరిరక్షించాలి. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక కలెక్టరేట్‌ను అక్కడి నుంచి వెంటనే తరలించాలి” అని ఆయన డిమాండ్ చేశారు.అలాగే, రైతులు మరియు వ్యవసాయ మార్కెట్ అవసరాల కోసం ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డు భూమిలో రెండు ఎకరాలను



రాజకీయ పార్టీ కార్యాలయానికి కేటాయించడాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించి, ఆ కేటాయింపును వెంటనే రద్దు చేయాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డు భూములను రైతులు, వ్యాపారులు, ప్రజా అవసరాలకు ఉపయోగపడే విధంగా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఆర్ ఏ ఆర్ ఎస్ పరిరక్షణ, నూనెపల్లె మార్కెట్ యార్డు భూముల రక్షణ కోసం ప్రజా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక స్పష్టం చేసింది. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన ఈ రెండు నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు ప్రజా ఒత్తిడిని కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, కో-కన్వీనర్లు బాబా ఫక్రుద్దీన్, సోమన్న, చౌడప్ప, మజీద్ ఖాన్, జానయ్య, పట్నం రాముడు, షణ్ముఖ, సుధాకర్ రావు, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, మోహన్ బాబు, రవికుమార్, ఏసురాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆపన్నహస్తం

నిత్య సురభి ట్రస్ట్ చైర్మన్ ఉదారత

-నిత్యవసర సరుకులు, నగదు అందజేత

అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్): అనారోగ్యం.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న రెండు పేద కుటుంబాలకు నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం అండగా నిలిచింది. ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో మంగళవారం పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం, నగదు, దుస్తులు అందజేశారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలకు చేయూత

పాతూరుకు చెందిన రేష్మ, ముస్తఫా దంపతులు, వారికి ముగ్గురు కుమార్తెలు అనేక కష్టాలతో జీవనం సాగిస్తున్నారు. ముస్తఫా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తుండగా, రేష్మ పూలు అల్లిక తో భర్తకు చేదోడుగా ఉంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. అనారోగ్యంతో రేష్మ నడవలేని పరిస్థితికి చేరుకోవడంతోపాటు.. ముస్తఫాకు గుండె సంబంధిత సమస్యతో బైపాస్ శస్త్రచికిత్స జరగడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను



ఎదుర్కొంటూ వస్తున్న వారి పరిస్థితిని తెలుసుకున్న ట్రస్ట్ చైర్మెన్ ఒక్కొక్క కుటుంబానికి కలిపి 42 రకాల నిత్యావసర వస్తువులు, బియ్యం ప్యాకెట్, రూ.5 వేల నగదు, దుస్తులు అందజేశారు.

పేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలి

అందులో భాగంగా ఖాజానగర్‌కు చెందిన రాము, భారతి దంపతుల కుటుంబానికీ ఇదే విధంగా సాయం అందించారు. ప్లంబర్‌గా పనిచేసే రాము అనారోగ్యంతో ఏడు నెలలుగా మంచానికే పరిమితమయ్యారు. దీంతో కుటుంబ పోషణ కష్టంగా మారింది. వారి పరిస్థితిని గుర్తించిన నిర్మలమురళి 42 రకాల నిత్యావసర సరుకులు,




బియ్యం ప్యాకెట్, రూ.5 వేల నగదు అందించారు. ఈ రెండు కుటుంబాలకు దాదాపు రూ.22 వేలకు పైగా ఖర్చుతో సాయం అందించినట్లు నిర్మలమురళి తెలిపారు. ట్రస్ట్ సభ్యురాలు అనీస్ ఫాతిమా సహకారంతో ఇరువురు కుటుంబాలకి నిత్యవసరాలు అందించి ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. పేదలకు సహాయం చేయడంలో తమ ట్రస్ట్ నిరంతరం ముందుంటుందని, ఇందుకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం

అనంతలో రూ.107.71 కోట్లతో భారీ ప్రాజెక్టులు

తాగునీటి సరఫరాను పటిష్టం చేస్తాం : మంత్రి టీజీ భరత్, ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి





సరఫరా చేస్తామని తెలిపారు. పనులను ఆరు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

నగరంలో తాగునీరు, మురుగునీటి సమస్యలకు తాత్కాలిక ఉపశమనం కాకుండా భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అమృత్ 2.0 కింద రూ.107 కోట్లకుపైగా నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నగర అభివృద్ధి, సంక్షేమానికి ఈ రెండేళ్లలో రూ.1,300 కోట్లతో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు.



అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్): బిందెడు నీటి కోసం ఎదురుచూపులు.. కాలనీల్లో తాగునీటి కోసం అవస్థలు.. ఇంటి ముందు నిలిచే మురుగుతో ఇబ్బందులు.. నగర ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఈ సమస్యలకు ఇక తెరపడనుంది. తాగునీటి సరఫరాను పటిష్టం చేయడంతోపాటు మురుగునీటి వ్యవస్థను ఆధునీకరించేందుకు రూ.107.71 కోట్లతో రెండు భారీ ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన ఈ పనులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం పాతూరులో శ్రీకారం చుట్టారు.

12.27 కిలోమీటర్ల కొత్త డిస్ట్రిబ్యూషన్ ఏర్పాటు

నగరంలో ప్రస్తుతం కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతున్న తాగునీటి సరఫరాను విస్తరించి ప్రతి ఇంటికీ నీరు అందించడమే లక్ష్యంగా రూ.37.39 కోట్లతో వాటర్ సప్లై ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్ చేపట్టారు. 5.47 కిలోమీటర్ల గ్రావిటీ మెయిన్ పైప్‌లైన్, 12.27 కిలోమీటర్ల కొత్త డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో నీటి సరఫరాలో ఉన్న అంతరాలు తగ్గనున్నాయి. మరోవైపు ఆరు కొత్త ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా 5,200 కిలో లీటర్ల అదనపు నీటి నిల్వ సామర్థ్యం అందుబాటులోకి రానుంది. మారుతీనగర్, సంగమేశ్‌నగర్, ఆదర్శ్‌నగర్, గాంధీపార్క్, జనశక్తినగర్ తదితర ప్రాంతాల్లో ట్యాంకులు నిర్మించనున్నారు.



కిలోమీటర్ల మేర నీటిని పంపింగ్ చేసి సరఫరా చేస్తాం

ఈ అంశానికే ప్రాజెక్టులో ప్రాధాన్యం ఇచ్చారు. రూ.70.32 కోట్లతో సీవరేజ్ అండ్ సెప్టేజ్ మేనేజ్‌మెంట్ స్కీమ్ చేపట్టారు. 25 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించనున్నారు. మురుగునీటిని తరలించేందుకు 5.47 కిలోమీటర్ల సీవర్ ట్రంక్ మెయిన్, ప్లాంట్ నిర్వహణకు 250 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్నారు. శుద్ధి చేసిన నీటిని పునర్వినియోగించేలా చర్యలు చేపట్టనున్నారు. నగరంలో సుమారు 80 వేల ఇళ్లు ఉండగా ప్రస్తుతం 40 వేల ఇళ్లకు ఇంటింటికీ నీరు అందుతోందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. మిగిలిన ఇళ్లకూ నీరు అందించేందుకే అమృత్ 2.0 ప్రాజెక్టును తీసుకొచ్చామన్నారు. పాతూరులోని దక్షిణ ప్రాంతానికి సుమారు ఐదు కిలోమీటర్ల మేర నీటిని పంపింగ్ చేసి

దగ్గుపాటి చొరవ అభినందనీయం :మంత్రి టీజీ భరత్

అనంతపురం నగరానికి తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి టీజీ భరత్ అన్నారు. మురుగునీటి శుద్ధికి 25 ఎంఎల్‌డీ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా నగర పారిశుద్ధ్యానికి కూడా ఊతమిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్సీ రమాదేవి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం



అమరావతి,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే సంస్థలపై చట్టప్రకారం ముందుకెళ్లాలని స్పష్టం చేశారు.కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాల యాజమాన్యాలు తమ స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పోటీ పరీక్షల కోసం తమ వద్ద శిక్షణ పొందుతున్న యువతపై ఒత్తిడి తెచ్చి, వారిని రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ధర్నాలలో పాల్గొనేలా చేస్తున్నట్లు తేలిందని అధికారులు పేర్కొన్నారు. దురుద్దేశంతోనే అభ్యర్థులను ఈ ఆందోళనల వైపు మళ్లిస్తున్నారని ముఖ్యమంత్రికి వివరించారు.వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు 2026, జీవో నెంబర్ 9 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిర్దేశిత మార్గదర్శకాలకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలను పక్కనపెట్టి కొన్ని సంస్థలు రాజకీయ కార్యకలాపాలు నడుపుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, అభ్యర్థులను రాజకీయ కుట్రల్లోకి లాగాలని చూస్తే కఠిన పరిణామాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఏ కోచింగ్ సెంటర్‌పైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేసింది.

మనం ఇంకా సిద్ధం కాలేదు..


ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి: బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు



,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
టెక్నాలజీ రంగంలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచే మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఏఐ' పురోగతి వేగాన్ని కొంతమేర తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ సాంకేతికత తీసుకురాబోయే భారీ మార్పులను ఎదుర్కొనేందుకు ప్రపంచం ఇంకా సిద్ధంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక అంశాలను పంచుకున్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది గతంలోని పర్సనల్ కంప్యూటర్లు లేదా ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణల కంటే భిన్నమైనదని, ఇది సమాజంలో లోతైన మార్పులకు కారణమవుతుందని బిల్ గేట్స్ వివరించారు.
"ఇంత వేగవంతమైన, విస్తృతమైన మార్పులకు మనం ఇంకా సంసిద్ధం కాలేదు. నిరంతరం ఆవిష్కరణలను ప్రోత్సహించే నేనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యంగా అనిపించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో ఏఐ ఆధారిత సైబర్ దాడుల రూపంలో పెను ముప్పు పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలోనే, స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ మోడల్స్ నియంత్రణ కోల్పోయినట్లు వార్తలు వచ్చిన 'హగ్గింగ్ ఫేస్ ఘటన'ను ఆయన ప్రస్తావించారు.ఇటీవల టెస్లా అధినేత ఎలాన్ మస్క్, ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ వంటి టెక్ దిగ్గజాలు సైతం ఏఐ అభివృద్ధి వేగం పట్ల ఇటువంటి ఆందోళనలనే వ్యక్తం చేశారు. ఇప్పుడు బిల్ గేట్స్ కూడా వారి వాదనతో ఏకీభవించడం ప్రాధాన్యత సంతరించుకుంది.మరోవైపు, ఏఐ వల్ల అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయని గేట్స్ ఫౌండేషన్ విశ్వసిస్తోంది. తమ 'గోల్‌కీపర్స్ రిపోర్ట్'లో పేర్కొన్నట్లుగా, ఏఐని సరైన మార్గంలో నడిపిస్తే, అది సామాజిక సమానత్వాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనంగా మారుతుందని వెల్లడించింది. ఈ దిశగా, సమానత్వంతో కూడిన ఏఐ అభివృద్ధి కోసం తమ ఫౌండేషన్ 1 బిలియన్ డాలర్లను కేటాయించినట్లు స్పష్టం చేసింది.

ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదం..

నిందితులను అరెస్ట్ చేయొద్దన్న హైకోర్టు



హైదరాబాద్ ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయొద్దని ధర్మాసనం ఆదేశించింది. కేవలం నోటీసులు ఇచ్చి దర్యాప్తు కొనసాగించాలని పోలీసులకు స్పష్టం చేసింది.ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల కింద కేసులు నమోదైనప్పుడు నిందితులను ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తుచేసింది. వాటిని పక్కనపెట్టి అరెస్టులకు ఎలా వెళతారని పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది.మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి ప్రాంతంలో కాంగ్రెస్ నిర్వహించిన నిరసన కార్యక్రమం తర్వాత ఈ వివాదం మొదలైంది. నిరసన జరిగిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నేతలు, స్థానికుల ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో వారిలో కొందరు హైకోర్టును ఆశ్రయించారు.
ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన ధర్మాసనం.. నిందితుల అరెస్టుపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. తదుపరి చర్యలను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని పోలీసులను ఆదేశించింది.

'అలయ్ బలయ్'కి రండి..

చంద్రబాబును కలిసి ఆహ్వానించిన దత్తన్న



హైదరాబాద,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో, అక్టోబర్ 22న నిర్వహించే ప్రతిష్ఠాత్మక 'అలయ్ బలయ్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని చంద్రబాబును దత్తాత్రేయ ప్రత్యేకంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని, ఆత్మీయతను చాటుతున్న 'అలయ్ బలయ్' విశిష్టతను చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. దత్తాత్రేయ ఆహ్వానం పట్ల చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. వేడుకకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు. దత్తాత్రేయ మాట్లాడుతూ, "అలయ్-బలయ్ వేదిక తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు మరియు సమాజంలోని వివిధ వర్గాల మధ్య సోదరభావాన్ని పెంపొందించే వేదిక" అని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో కేవలం ఆహ్వానం మాత్రమే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సంబంధాల బలోపేతంపైనా ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఉభయ రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణం, ఉమ్మడి ప్రయోజనాలు, తెలుగు ప్రజల ఐక్యత, పరస్పర సహకారం వంటి కీలక అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చాయి.

కర్ణాటకలో విషాద ఘటన.. ఫ్రిజ్ పేలి నలుగురు మహిళలు మృతి

కర్ణాటకలోని బెళగావిలో ఘోర ప్రమాదం

రిఫ్రిజిరేటర్ పేలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

మరో ఇద్దరికి 60 శాతం కాలిన గాయాలు, పరిస్థితి విషమం

ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



బెళగావి ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
కర్ణాటకలో విషాద ఘటన చోటుచేసుకుంది. బెళగావి జిల్లాలోని ఒక ఇంట్లో రిఫ్రిజిరేటర్ పేలడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.
బెళగావి నగరంలోని సెంట్రల్ బస్ స్టాండ్ సమీపంలో గల చవత్ గల్లీలో రాజారాం కుటుంబం నివసిస్తోంది. మంగళవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఇంట్లోని రిఫ్రిజిరేటర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలింది. ఈ పేలుడు ధాటికి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో నిద్రిస్తున్న వారిలో నలుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులను శారద (50), ఆమె కుమార్తెలు ప్రియ, గంగతో పాటు భారతి అనే మహిళగా గుర్తించారు. వీరంతా మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో రాజారాంతో పాటు రోహన్ అనే బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి.
ప్రమాదంలో గాయపడిన వారి శరీరాలు 60 శాతానికి పైగా కాలిపోయినట్లు అధికారులు వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను అన్వేషిస్తున్నారు. ఈ విషాద ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా, ఆ ఫ్రిజ్ కొత్తదని తెలుస్తోంది.

రూ.3.93 లక్షల కోట్లను వెనక్కి తీసుకున్న ఆర్‌బీఐ..

బ్యాంకింగ్ వ్యవస్థలో అధిక ద్రవ్య లభ్యతను తగ్గించేందుకు ఆర్‌బీఐ చర్యలు

వీఆర్ఆర్ఆర్ వేలం ద్వారా రూ.3.93 లక్షల కోట్లను సమీకరణ

ఎఫ్‌సీఎన్ఆర్-బీ డిపాజిట్ల కారణంగా వ్యవస్థలో భారీగా పెరిగిన నగదు

మనీ మార్కెట్ రేట్లను రెపో రేటుకు అనుగుణంగా ఉంచడమే ప్రధాన లక్ష్యం



,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
బ్యాంకింగ్ వ్యవస్థలో పేరుకుపోయిన అదనపు ద్రవ్య లభ్యతను (లిక్విడిటీ) నియంత్రించేందుకు ఆర్‌బీఐ మరోసారి రంగంలోకి దిగింది. తాజాగా నిర్వహించిన 'వేరియబుల్ రేట్ రివర్స్ రెపో' (వీఆర్ఆర్ఆర్) వేలం ద్వారా రూ.3,93,352 కోట్లను ఆర్‌బీఐ వెనక్కి తీసుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థలో అదనపు నిధులను తగ్గించి, మనీ మార్కెట్ రేట్లను రెపో రేటుకు అనుగుణంగా ఉంచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టింది.ఈ వేలం కోసం ఆర్‌బీఐ రూ.5 లక్షల కోట్ల నోటిఫైడ్ మొత్తాన్ని ప్రకటించగా, బ్యాంకుల నుంచి రూ.3,93,352 కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి. వచ్చిన బిడ్లన్నింటినీ ఆర్‌బీఐ ఆమోదించింది. ఈ నిధులను 5.24 శాతం కటాఫ్, వెయిటెడ్ యావరేజ్ రేటుతో స్వీకరించినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. సెప్టెంబర్ 11 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత సుమారు రూ.10.73 లక్షల కోట్లుగా ఉన్నట్లు అంచనా.
బ్యాంకులు ఇటీవల భారీగా ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (ఎఫ్‌సీఎన్ఆర్-బీ) డిపాజిట్లను సమీకరించడమే ఈ అదనపు నగదుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ డిపాజిట్ల ద్వారా వచ్చిన విదేశీ కరెన్సీని బ్యాంకులు ఆర్‌బీఐతో స్వాప్ చేసుకోవడంతో వాటికి పెద్ద మొత్తంలో రూపాయి ద్రవ్యం అందుబాటులోకి వచ్చింది. ఈ అదనపు నిధులను నియంత్రించేందుకు గత నెల నుంచి ఆర్‌బీఐ వరుసగా వీఆర్ఆర్ఆర్ వేలాలను నిర్వహిస్తోంది.వీఆర్ఆర్ఆర్ వేలంతో పాటు మరో కీలకమైన చర్యను కూడా ఆర్‌బీఐ ప్రకటించింది. అదనపు ద్రవ్యాన్ని మరింత సమర్థంగా నియంత్రించేందుకు ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ (ఓఎంఓ) కింద రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను విక్రయించనుంది. మూడు విడతల్లో ఈ అమ్మకాలు జరగనున్నాయి. మొదటి విడతలో భాగంగా సెప్టెంబర్ 17న రూ.50,000 కోట్ల విలువైన సెక్యూరిటీలను విక్రయిస్తారు. ఆ తర్వాత సెప్టెంబర్ 21, 28 తేదీల్లో రూ.25,000 కోట్ల చొప్పున రెండు విడతల్లో వేలాలు జరుగుతాయి. ఇదే నెల ఆరంభంలో నిర్వహించిన ఓవర్ నైట్ వీఆర్ఆర్ఆర్ వేలంలో కూడా ఆర్‌బీఐ రూ.3.53 లక్షల కోట్లకు పైగా నిధులను సమీకరించింది.

లోకల్ ఫైట్.. జనసేన వ్యూహం ఏంటి?



అమరావతి ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
స్థానిక ఎన్నికల విషయంలో జనసేన పార్టీ వ్యూహం ఆసక్తి రేపుతోంది. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా తాము త్యాగాలు చేయడానికి సిద్ధంగా లేమని, బలం ఉన్న చోట పోటీచేస్తామని కరాఖండీగా చెబుతున్న జనసేన పార్టీ అదే సమయంలో మిత్రపక్షం టీడీపీని ఇరుకున పెట్టేలా ప్రకటనలు చేస్తుండటం వ్యూహంలో భాగమేనా? అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమకు బలం ఉందని ఒకవైపు చెబుతూ, మరోవైపు మిత్రపక్షం టీడీపీ తొక్కేస్తుందంటూ ప్రకటనలు చేయడమే అంతుచిక్కడం లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. కూటమిలో టీడీపీ వైఖరిని ప్రశ్నిస్తూ జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అయితే ఎమ్మెల్యే బొలిశెట్టి చేసిన ప్రకటనకు ఆ పార్టీ అధిష్టానం కూడా కట్టుబడి ఉన్నట్లు ప్రస్తుత పరిస్థితులు సూచిస్తున్నాయని అంటున్నారు.
కూటమిలో టీడీపీ-జనసేన సంబంధాలపై విస్తృత చర్చ జరుగుతోంది. తాము మరో మూడు సాధారణ ఎన్నికల వరకు కలిసి ఉంటామని ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి నారా లోకేశ్ స్పష్టంగా ప్రకటనలు చేస్తున్నారు. కానీ, ఆయా పార్టీలకు చెందిన నాయకులు మాత్రం భిన్న స్వరాలు వినిపిస్తూనే ఉన్నారు. ఇటీవల ఒంగోలులో మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాస్ మిత్రపక్షం టీడీపీకి చెందిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పై బహిరంగ విమర్శలు చేయగా, కొద్దిరోజుల క్రితం తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి ఏకంగా టీడీపీ పార్టీ వైఖరిని నిందిస్తూ చేసిన వ్యాఖ్యలు మరింత వేడిని పెంచాయని అంటున్నారు.
స్థానిక ఎన్నికల సమయంలో ఇటువంటి ప్రకటనలు చేయడాన్ని వ్యూహంలో భాగంగానే చూడాలని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. జనసేన నేతలు వరుసగా కూటమి ఐక్యతను ప్రభావితం చేసేలా మాట్లాడుతున్నప్పటికీ ఆ పార్టీ హైకమాండ్ కల్పించుకోకపోవడం చూస్తే తమ మనోగతం తెలియజేసేందుకు ఆ పార్టీ ఒక పద్ధతి ప్రకారం ఇటువంటి ఎత్తుగడ ఎంచుకుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు. స్థానిక ఎన్నికల్లో టీడీపీతో సమానంగా ప్రాతినిధ్యం ఉండాలని జనసేన నేతలు కోరుకుంటున్నట్లు చెబుతున్నారు. అయితే పెద్దపార్టీ అయిన టీడీపీతో సమానంగా ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ తమ బలానికి తగినట్లు గౌరవం పెరిగేటట్లు సీట్ల కేటాయింపు ఉండాలని జనసేన కోరుకుంటున్నట్లు చెబుతున్నారు.
రాష్ట్రంలో జనసేనకు ప్రస్తుతం 21 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న మొత్తం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను తమ పార్టీకి పదిలేయాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో అదనంగా విజయవాడ, మచిలీపట్నం, ఏలూరు, ఒంగోలు, గుంటూరు కార్పొరేషన్లు జనసేన అడుగుతుందని చెబుతున్నారు. కాకినాడ, తిరుపతి కార్పొరేషన్లలో జనసేన ఎమ్మెల్యేలు ఉండటంతో ఆ స్థానాలు తమకే ఇవ్వాలని కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో టీడీపీ నేతలు కంగారు పడుతున్నారని అంటున్నారు. రాష్ట్రంలో దాదాపు 17 కార్పొరేషన్లు ఉండగా, అందులో 8 నుంచి 9 స్థానాలను జనసేన అడుగుతుండటమే పరిస్థితిని వేడెక్కిస్తోందని అంటున్నారు. అయితే ఇదంతా జనసేన వ్యూహాత్మక ఎత్తుగడగా పరిశీలకులు భావిస్తున్నారు. కూటమిలో టీడీపీపై ఈ స్థాయిలో ఒత్తిడి తేకపోతే జనసేనకు రెండు లేదా మూడు స్థానాలతో సరిపెట్టే అవకాశాలు ఉన్నాయని, సగం కార్పొరేషన్లకు కర్చీఫ్ వేస్తే నాలుగో వంతు స్థానాలు అయినా ఇవ్వకపోతారా? అన్నట్లు ఆ పార్టీ ఆలోచనలు ఉన్నాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు

మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి లొంగుబాటు



నిజామాబాద్ ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):-
దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాదంలో అత్యంత కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకురాలు, డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి (అలియాస్ లత/లలిత/రేలా/జ్యోతి) లొంగిపోయారు. నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఎదుట ఆమె మంగళవారం అధికారికంగా లొంగిపోయారు. సుశీల సరెండర్‌తో మావోయిస్టుల పునర్నిర్మాణ సామర్థ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, ఇది రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద పతనానికి ముగింపు దశగా నిలిచిందని పోలీసులు అభివర్ణించారు.
ఈ చారిత్రాత్మక పరిణామంతో 2026 సంవత్సరం తెలంగాణ పోలీసు శాఖ పోరాటంలో ఒక కీలక మలుపుగా మారింది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (SIB), గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల సమన్వయంతో సాగించిన వ్యూహాత్మక చర్యల వల్ల ఈ ఏడాది ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో మొత్తం 266 మంది అజ్ఞాత మావోలు హింసామార్గాన్ని వీడి లొంగిపోయారు.
ఈ ఏడాది లొంగిపోయిన వారిలో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 25 మంది డివిజనల్ కమిటీ కార్యదర్శులు/సభ్యులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరితో పాటు 94 మంది ఏరియా కమిటీ సభ్యులు, 131 మంది సాధారణ మావోయిస్టులు లొంగిపోవడంతో పార్టీ నెట్‌వర్క్ అగ్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పూర్తిగా ఛిన్నాభిన్నమైందని వెల్లడించారు.
ప్రస్తుతం తెలంగాణకు చెంది బయటి రాష్ట్రాల్లో పనిచేస్తున్న ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు (గణపతి), జడె రత్నబాయి (సుజాత), వార్త శేఖర్ (మంగు) అనే ముగ్గురు నేతలు మాత్రమే అజ్ఞాతంలో మిగిలారని పోలీసులు ధ్రువీకరించారు. సుశీల రాణి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ పూర్తిగా బలహీన పడిందని... అజ్ఞాతంలో ఉన్న మిగిలిన వారందరూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న లొంగుబాటు, పునరావాస విధానాన్ని ఉపయోగించుకుని సాధారణ జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

రాయికల్ లైన్స్ క్లబ్ వాసం ప్రసాద్ ఆధ్వర్యంలో

ఉచితంగా 130 మట్టి గణపతుల పంపిణీ

రాయికల్ మండలం సెప్టెంబర్,15(రిపబ్లిక్ న్యూస్)

రాయికల్ మండల లైన్స్ క్లబ్ ఎన్నో పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో సఫలీకృతులయ్యారు అందులో భాగంగా ఉచిత కంటి ఆపరేషన్లు ప్రజలకు అవసరమున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని విజయవంత చేస్తున్న లైన్స్ క్లబ్ అధ్యక్షుడు వాసం ప్రసాద్ ఆలాగె సభ్యులను మండల ప్రజలు పట్టణ ప్రజలు ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో గల లైన్స్ క్లబ్ అధ్యక్షులు వాసశీ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం 130 మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ప్రజలకు అందజేశారు పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని అందరికీ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వాసం ప్రసాద్ వాసం స్వామి, లక్ష్మీనారాయణ టైలర్,మేకల రమేష్, బత్తిని భూమయ్య, సుదర్శన్, హనుమాన్ దేవాలయ ఆలయ కమిటీ చైర్మన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



రాయికల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం.

రాయికల్ మండలం సెప్టెంబర్,15(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో ఘనంగా నిర్వహించారు. విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి మరియు పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేసిన 28 మంది ఉపాధ్యాయులను, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లను సత్కరించి పురస్కారాలు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున యంపిడివో బి.చిరంజీవి, యం.పి.ఓ.సుష్మ,మున్సిపల్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ నాయకులు తురగా శ్రీధర్ యంఇఓ శ్రీపతి రాఘవులు హాజరయ్యారు.రాయికల్ మండల విద్యారంగంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను వారు అభినందించారు. మండలాన్ని విద్యతో పాటు



అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయుల నిబద్ధత, కృషి, సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులకు పలువురు అభినందనలు తెలిపారు.

వినాయక విగ్రహాల వద్ద అవాంఛనీయ సంఘటన జరక్కుండా మెలగండి,

పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉంది గుర్తుంచుకోండి సి ఐ.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్.

వినాయక విగ్రహాల వద్ద వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని రైల్వే కోడూరు రూరల్ సిఐ. శ్రీనివాసులు గ్రామస్తులకు భక్తులకు సూచించారు ఓబులవారిపల్లి మండలంలో చిన్నఓరంపాడు, పున్నాటివారిపల్లి, ఓబులవారిపల్లి,తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు,మద్యం సేవించి చిన్న చిన్న మాటలతో గొడవలకు దిగరాదని,ఎవరైనా తాగి గొడవలు,అవాంఛనీయ సంఘటనలకు ప్రేరేపించిన, చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా రైల్వే కోడూరు నియోజకవర్గంలో పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని ఎక్కడ ఎటువంటి గొడవలకు తావు లేకుండా శాంతిభద్రతలకు భంగం కలగకుండా భక్తిశ్రద్ధలతో వినాయక పూజ కార్యక్రమాలు జరుపుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి ఎస్సై సుజన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది ఉత్సవ కమిటీ,పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు



రాయికల్‌లోబస్టాండ్, గాంధీ చౌక్, శివాజీ చౌక్ వద్ద మరుగుదొడ్లు లేక ప్రజల అవస్థలు పాలకవర్గం అధికారులు గాడా నిద్రలో.....

-ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆరోపణ

రాయికల్ మండలం సెప్టెంబర్,15 (రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రం మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆరోపించారు రాయికల్ లో పట్టణంలో స్మశాన వాటిక ఉంది కానీ రాత్రిపూట లైట్లు లేక చిమ్మ చీకట్లో శవాలను కాలపెట్టడం ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుంది అయినా అధికారులు కానీ పాలకవర్గం కాని ఏలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అని ఆయన తీవ్రంగా ఆరోపించారు ఇప్పటికైనా అధికారులు రాత్రిపూట వెలుతురు వచ్చే విధంగా హైమాక్స్ లైట్లు బిగించాలని పాలకవర్గానికి అధికారులకు సూచించిన ఆడెపు రాజమౌళి సూచించారు రాయికల్ చుట్టుపక్కల ఉన్న సుమారు 50 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ వివిధ అవసరాల కోసం రాయికల్ పట్టణానికి వస్తుంటారు. అయితే పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో కనీసం మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు పట్టణంలో పాలకవర్గం ఉన్నాదా లేదా అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు నాయకులు అంటే పనిచేసే విధంగా ఉండాలి కానీ సమయాన్ని వృధాగా పోనివ్వడం వారి విలాసాలకే సమయాన్ని కేటాయిస్తున్నట్లు



ఆయన ఆరోపించారు ప్రజలకు అధికారులకు మధ్యవారతిగా ఉండేవారే ప్రజాప్రతినిధులు అలాంటి ప్రజాప్రతినిధులు రాయికల్ పట్టణంలో మాత్రం లేరని చెప్పవచ్చు అనీ రాజమౌళి అన్నారు అధికారంలోకి వచ్చాము కానీ ప్రజల వాగ్దానాలు మరిచిపోయారాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అలాగే మున్సిపల్ అధికారులపై ప్రజా ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు పట్టు కోల్పోయినట్టు స్పష్టంగా ఏర్పడుతుందని అని అన్నారు అలా అయితే అధికారులు పనిచేయలేక పోతారు ఇప్పటికైనా ప్రజాప్రతిని నిధులు అధికారులపై పట్టు సాధించాలని పాలకవర్గానికి హితవు పలికారు ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, షాపుల యజమానులను లేదా సమీపంలోని ఇళ్ల వారిని మరుగుదొడ్ల కోసం ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారుఅదేవిధంగా గాంధీ చౌక్, శివాజీ చౌక్ వంటి ప్రధాన కూడళ్ల వద్ద కూడా ప్రజలకు అందుబాటులో పబ్లిక్ టాయిలెట్లు, మూత్రశాలలు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ పరిస్థితుల కారణంగా ప్రజలు బహిరంగ ప్రదేశాలను ఉపయోగించాల్సి రావడం ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, మహిళల గౌరవానికి సంబంధించిన తీవ్రమైన సమస్య అని పేర్కొన్నారు.రాయికల్ మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బస్టాండ్, గాంధీ చౌక్, శివాజీ చౌక్ తదితర ప్రధాన ప్రాంతాల్లో మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఆధునిక పబ్లిక్ మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ఆడెపు రాజమౌళి డిమాండ్ చేశారు.“మున్సిపాలిటీగా పేరు రావడం మాత్రమే అభివృద్ధి కాదు. ప్రజలకు కనీస వసతులు కల్పించినప్పుడే నిజమైన పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుంది” అని ఆయన అన్నారు ప్రజలకు ఏ అవసరం ఉన్న నన్ను సపరేట్ చేయని సంప్రదించవచ్చని ఇలాంటి సమస్య ఉన్న తీర్చడానికి సిద్ధంగా ఉన్నాను సమస్యలతో నా వద్దకు రావాలని ఆడెపు రాజమౌళిజిల్లా అధ్యక్షులు, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా టెలిపోన్ నెంబర్ 9550413224 పై సంప్రదించాలని ఆయనకు కోరారు

వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ద్వాజారెడ్డి.





రైల్వే కోడూరు సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్.రైల్వే కోడూరు మండలం రాఘవరాజుపురం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని అరుంధతి వాడలో కొలువుదీరిన గణేశుని దర్శించుకుని ఆయన మెడలో పూలమాలవేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన రైల్వేకోడూరు మండల వైస్ ఎంపీపీ, రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, అనంతరం గ్రామస్తులతో ధ్వజారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా గ్రామంలో కొలువుదీరిన విజ్ఞేశ్వరుని గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పెద్దలు, వృద్ధులు, యువకులు అందరూ కలిసిమెలిసి సోదరభావంతో ఈ పండుగను నిర్వహించుకోవాలని కోరారు,ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, శివ కంభం నాగేంద్ర,బై రెడ్డి అనిల్ ,కంభం శ్రీనివాసులు, భత్తల సుబ్రహ్మణ్యం, అనంతరాజుపేట మణి, షఫీ, రమణ రెడ్డి,తేజ, రెడ్డి, కుంచం హరి,మరియు గ్రామస్తులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లిలో..: మండల కేంద్రం ఓబులవారిపల్లెలోని వినాయక నగర్ లో కొలువుదీరిన వినాయక స్వామిని ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వినాయక్ నగర్ లోని యువతనుద్దేశించి మాట్లాడుతూ యువత వినాయక చవితి వేడుకను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని చెడు వ్యసనాలకు లోను అందరూ సోదర భావంతో ఈ వేడుకను నిర్వహించుకోవాలని అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా అందరూ సంతోషంగా ఈ పండుగ జరుపుకోవాలని హితవు పలికారు,

రాత్రిపూట దళితవాడపై దాడి -కులం పేరుతో దూషణ

నీ అంత చూస్తాం అని బెదిరింపు.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్.

ఒంటిమిట్ట మండలం రచగుడిపల్లి గ్రామానికి చెందిన అగ్ర కులస్తులు, రాచ గుడిపల్లి హరిజనవాడ పై సోమవారం రాత్రి ఒక స్థల వివాదం పై దళితులపై దాడి చేసి గాయపరిచారు, రాచగుడిపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి ఆయన భార్య లక్ష్మీదేవి అతని బామ్మర్ది జస్వంత్ రెడ్డి సోమవారం రాత్రి సుమారు 9:30 సమయంలో డ్రైవర్ తో కలిసి హరిజనవాడలోకి వచ్చి ఆ స్థలం మీదా నీ బాబు సొమ్మ ఫలం మీద నీ పెత్తనం ఏందిరా రారా బయటికి నా కొడకా,లం..కొడకా అని కులం పేరుతో, మరియు నోటితో చెప్పలేని పేపర్లో రాయలేని భాషతో దుర్భాషలాడి నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి, ఆయన భార్య లక్ష్మీదేవి బామ్మర్ది జస్వంత్ రెడ్డి నాపై దాడి చేసి కొట్టారు, హరిజనవాడ పక్కన ఉన్నటువంటి సుమారు 25 సెంట్లు భూమి దళితులు గ్రామ అవసరాలకు వాడుకొంటా మన్నారు ఆ పక్కనే చిన్న పిల్లల స్కూలు కూడా ఉన్నది,ఆ స్థలంలో రాచగుడి పల్లి అగ్ర కులస్తులు హరిజనవాడ అనుకుని ఉన్న భూమిలో పార్టీ ఆఫీసు నిర్మించేందుకు సన్నా హాలు మొదలెట్టగా ఆ గ్రామానికి చెందిన బల్లి శేఖరయ్య పార్టీ కార్యాలయము ఇక్కడ నిర్మించడానికి వీలులేదని అడ్డుకొనగా ఇది నీ బాబు సొమ్మా మాల నా కొడకా నీ అంత చూస్తాం నువ్వు ఎవడ్రా మమ్మల్ని అడగడానికి నీకు ఎంత ధైర్యం అని నోటికి వచ్చినట్లు కులం పేరుతో దూషించి వెళ్లిపోయారు, రాత్రి సమయంలో గ్రామ పై దాడి చేసి సేకరయ్య అను నన్ను మెడపట్టి తోసి,ఈడ్చుకుంటూ కొట్టి గాయపరిచారు,అయన భార్య లక్ష్మీదేవి నా చెంప మీద కొట్టినది, మాగ్రామ అవసర నిమిత్తం ఆ స్థలం లో పార్టీ ఆఫీసు నిర్మించడానికి వీల్లేదని



ఆ స్థలం మా గ్రామానికి సంబంధించినది మీ ఊరికి మా ఊరికి చాలా దూరం ఉన్నది మీ ఊర్లో స్థలం ఉంటే కట్టుకోండి మా ఊరి పై దాడి చేసి కులం పేరుతో దూషించి దౌర్జన్యం చేయడం దుర్మార్గమని గ్రామస్తులు దాసరి సుబ్బరాయుడు, వానరాశి నరసింహులు, వాన రాశి శ్రీను, కవారి మెట్ల నాగరాణి వారికి చెప్పాగా వెంకటసుబ్బారెడ్డి ఆయన బామ్మర్ది జస్వంత్ రెడ్డి ఆయన భార్య లక్ష్మీదేవి మీ కేంద్ర విలువ ఇచ్చేది మాల నా కొడకల్లారా మీ అంతు చూస్తాం అని అక్కడి నుండి వెళ్లిపోయారని మేము భయపడి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయామని దళిత సంఘ నాయకుల సహాయముతో గ్రామస్తులు మంగళవారం ఒంటిమిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు అనంతరం రాష్ట్ర అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు పోలంరెడ్డి మల్లికార్జున, అంబేద్కర్ సేవా సమితి ప్రధాన కార్యదర్శి గాజుల ముత్యాల శీను, రాష్ట్ర అంబేద్కర్ సేవాసమితి ఉపాధ్యక్షుడు కొప్పల వెంకటరమణ, ఎస్సీ ఎస్టీ భూ సంరక్షణ జిల్లా అధ్యక్షులు గాలిశెట్టి మనోహర్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ డిసిసి బ్యాంక్, రాష్ట్ర దళిత నాయకుడు చంద్రశేఖర్ లు ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాసులను కలిసి దాడి విషయమై మాట్లాడి దళితులకు న్యాయం చేయాలని ఎక్కడో దూరంగా ఉన్నా అగ్రకులస్తులు హరిజనవాడ ఆనుకొని ఉన్న స్థలంలో పార్టీ ఆఫీస్ పెట్టడం ఏంటని, పక్కనే చిన్న పిల్లల స్కూలు





ఉందని వారికి తెలియదా దళితులపై కులం పేరుతో దూషించి దుర్భాషలాడిన వారిపై కేసు కట్టి అరెస్టు చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ ని కోరారు, సబ్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాసులు స్పందించి న్యాయం చేస్తామని హామీలు ఇవ్వడం జరిగినది, అనంతరం రాష్ట్ర దళిత నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లను కలిసి విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా దోషులు ఎంతటి వారైనా క్షమించేది లేదని పేదలకు న్యాయం చేయడమే మా కర్తవ్యం అని తెలియజేశారు, దళిత నాయకులు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల తాసిల్దార్ కు రాసగుడిపల్లి హరిజనవాడ స్థల విషయమై ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు రాష్ట్రంలో పేదల పై అగ్రకులాల దౌర్జన్యం ఎక్కువైనదని ఈ విషయంలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ దళితుల మీద జరుగుతున్న అన్యాయాలను అరికట్టి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి

చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్



గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి చెందిన సంఘటన మంగళవారం చౌడేపల్లిలో చోటుచేసుకుంది చౌడేపల్లి సంత గేటుకు చెందిన ఇక్కలూరి రాజేష్ 42 ప్రజాశక్తిలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు గత కొంతకాలంగా ఆయన దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు ఈ క్రమంలో ఉదయం ఇంట్లో ఉండగా ఛాతిలో నొప్పి రావడంతో ఉన్నట్టుండి అక్కడే కుప్పకూలి మృతి చెందాడు మృతునికి అనారోగ్యం తో ఉన్న తండ్రి తల్లి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు మరణ వార్త వినగానే ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు సంయుక్తంగా తరలివచ్చి కుటుంబ సభ్యులకు రూ 50వేలు అందించారు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో దహనక్రియలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

కన్నుల పండుగల వినాయక చవితి వేడుకలు

చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్



వినాయక చవితి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు మండలంలోని ప్రతి గ్రామంలోనూ వీధులలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి స్వామి వారిని అందులోంచి విశేష పూజారి కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం నుంచి బొజ్జ గణపయ్య తొలి పూజలు అందుకున్నారు చౌడేపల్లి పట్టణంలోని నేతాజీ నగర్ బజారు వీధి మృత్యుంజయస్వర స్వామి ఆలయం కన్యకా పరమేశ్వరి ఆలయం సంత గేటు బత్తలాపురం రోడ్డు గాంధీ వీధి రామస్వామి మండపం తదితర ప్రాంతాలలో 10 నుంచి 18 అడుగుల వరకు గణపయ్యలను ఉంచి ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు ఆయా కేంద్రాల వద్ద భక్తులకు భోజన వసతి కల్పించారు.

మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-2 ఉచిత శిక్షణ దరఖాస్తుకు ఈ నెల 25 వరకు గడువు పెంపు

మైనారిటీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి -మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు



అమరావతి,సెప్టెంబరు 15(రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్-2026ను అనుసరించి గ్రూప్-2 పరీక్షలకు పోటీపడే మైనారిటీ అభ్యర్థులను ఉచిత శిక్షణకు ఎంపిక కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు గడువును మరోసారి పెంచినట్లు మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలోని సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం) ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనని మంత్రి గుర్తు చేశారు. ఈనెల 10వ తేదీ వరకు నిర్దేశించిన గడువు ను 15 వ తేదీ వరకు పొడిగించిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. అయితే ఈ గడువును మరోసారి పెంచి ఈనెల 25వతేది వరకు దరఖాస్తు చేయడానికి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఈ అదనపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పొడిగించిన గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 సివిల్ పరీక్షకు హాజరుకావాలనుకునే మైనారిటీ అభ్యర్థులకు శ్రేష్ఠమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సహకారాన్ని అందించడమే ఉచిత శిక్షణా కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.మరిన్ని వివరాల కోసం సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం),మైనారిటీ సంక్షేమ శాఖ,వెబ్‌సైట్: **https://apced-mmwd.org** ఫోన్: 08645-297535 / 7386789966. సంప్రదించాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

ఉపాధ్యాయుడే.. సమాజ నిర్మాత

-ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది

-రిటైర్డ్ ఐఆర్ఎస్ లక్క భూషణం, ఎంఈఓలు బ్రహ్మం నాయక్, కోటయ్యలు

- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం..



నంద్యాల సెప్టెంబర్15(రిపబ్లిక్ న్యూస్):-
సమాజ నిర్మాత ఉపాధ్యాయుడే అని రిటైర్డ్ ఐఆర్ఎస్ లక్క భూషణం, నంద్యాల, పాణ్యం మండల విద్యాధికారులు బ్రహ్మం నాయక్, కోటయ్యలు అన్నారు. సోమవారం రాత్రి పట్టణం లోని రోటరీ స్కూల్ నందు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుబ్బన్న అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ పొందిన నంద్యాల మండలం రాయమాల్పురం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్, పాణ్యం మండలం కొణిదేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాప్, సిరివెళ్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ సురేష్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బ్రహ్మం, కోటయ్య, లక్ష్మభూషణం ఆళ్లగడ్డ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నల్లమల రాజు, ఎస్.ఎ.పి.డి మరియు పీఈటి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రవికుమార్, గౌరవాధ్యక్షులు కేశవ నాయక్ తదితరులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది అని అన్నారు. ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం మరియు నాణ్యమైన విద్యను అందించి చిన్నారులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు సుబ్బన్న మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తా మని తెలిపారు. అవార్డు గ్రహీతలను రోటరీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్యతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సర్వేర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి హామీల అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ఆలస్యం లేకుండా పనులు ప్రారంభించేలా చర్యలు సీఎస్ సాయి ప్రసాద్





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 15)ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేసి సంబంధిత శాఖల హెచ్ఓడీలకు పంపించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ కలెక్టర్లను ఆదేశించారు.విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి హామీల అమలుపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి ఆర్థిక వ్యయం అవసరమయ్యే పనులకు మాత్రమే ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత హెచ్ఓడీలకు పంపాలని సూచించారు.హామీల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రతిపాదనలు సిద్ధం చేయడం నుంచి పనులు గ్రౌండింగ్ చేసే వరకు ప్రతి దశను సమర్థవంతంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ, జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా సంబంధిత శాఖల అధికారులు వేగంగా ప్రతిపాదనలు రూపొందించి హెచ్ఓడీలకు పంపాలని ఆదేశించారు.సమావేశంలో సీపీఓ భారతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డ్వామా పీడీ నరసింహ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై నేడు అభ్యంతరాల స్వీకరణ



బండి ఆత్మకూరు ,సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):- బండి ఆత్మకూరు మండలంలోని మండల ప్రాదేశిక నియోజక వర్గాలు, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గాలు (ఎంపీటీసీ, జెడ్పిటిసి) ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో పొందు పరచడం జరిగిందని ఎంపీడీవో గాయిత్రి తెలిపారు. మంగళ వారం ఆమె స్థానిక మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో కలిసి నోటీస్ బోర్డు నందు పోలింగ్ కేంద్రాల జాబితా పొందుపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 38380 ఓటర్లు ఉండగా ప్రదిపాదించిన పోలింగ్ కేంద్రాలు 42 . ఈపోలింగ్ కేంద్రాల్లో సగటున 914 మంది ఓటర్లను నమోదు చేయడం జరిగిందన్నారు. వీటి పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నేడు అనగా 16-9-26 వ తేదీ స్థానిక మండల పరిషత్ కార్యాలయం,మండల రెవెన్యూ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఇంజనీర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఇంజనీర్స్ దినోత్సవం

. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురామిరెడ్డి, విశ్రాంత ఇంజనీర్లు మురహరి రావు, పి .రాముడు లకు లయన్స్ క్లబ్ జాతీయ ఇంజనీర్ల దినోత్సవం పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

. నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్, నంద్యాల జిల్లా పంచాయతీ రాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్, జిల్లా సచివాలయ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి

ఉత్తమ సేవలు అందించిన ఇంజనీర్లకు ప్రశంసా పత్రాలు, పంచాయతీరాజ్ సంఘాల తరపున అందజేశారు.

. రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేసిన ఇంజనీర్లు



నంద్యాల సెప్టెంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్) :
మంగళవారం భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని నిర్వహించే జాతీయ ఇంజనీర్ల దినోత్సవం నంద్యాలలో స్థానిక రామకృష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా విభాగం, పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్ల జిల్లా సంఘం, సచివాలయ ఇంజనీర్ల జిల్లా సంఘం సంయుక్త నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల విజయ బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురామిరెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, లయన్స్ అంతర్జాతీయ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. 30 మంది ఇంజనీర్లు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. తదుపరి రామకృష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. రఘురామిరెడ్డి అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వి. సుధాకర్ రెడ్డి, డిప్లమా ఇంజనీర్స్ సంఘం అధ్యక్షుడు శివ శంకర్, సచివాలయ ఇంజనీర్స్ సంఘం అధ్యక్షుడు సంతోష్ రెడ్డి నిర్వహణలో జరిగిన జాతీయ ఇంజనీర్ల దినోత్సవం లో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, లయన్స్ అంతర్జాతీయ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ అతిథులుగా పాల్గొన్నారు.

ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఇంజనీర్ల దినోత్సవాన్ని ప్రారంభించారు.

ఇంజనీర్ల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్, షటిల్, చెస్ , క్యారమ్స్ క్రీడా పోటీల విజేతలకు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన అసిస్టెంట్ ఇంజనీర్లు ఏడు మంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లలో, మండలానికి ఒకరు చొప్పున 29 మందికి ఉత్తమ సేవ పురస్కారాలు అందజేశారు.

నంద్యాల లయన్స్ క్లబ్ తరపున లయన్స్ సీనియర్ సభ్యులు, ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి, సుధీర్ కుమార్ రెడ్డి ల సహకారంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురామిరెడ్డి, విశ్రాంత ఇంజనీర్లు మురహరి రావు, పి. రాముడు లకు లయన్స్ క్లబ్ జాతీయ ఇంజనీర్ల దినోత్సవం పురస్కారాలు అందించి సన్మానించారు. ఇంజనీర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవజీవన్ బదిరుల పాఠశాల కు క్రీడా పరికరాల కొనుగోలుకు 12 వేల రూపాయలు విరాళాలు అందించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురాం రెడ్డి మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జాతికి చేసిన సేవలను గుర్తుచేసి, వారి స్ఫూర్తితో యువ ఇంజనీర్లు జాతి నిర్మాణంలో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి రంగంలో ఇంజనీర్ల పాత్ర ప్రముఖంగా ఉంటుందన్నారు. సాంకేతికతను పెంపొందించుకుని ప్రజలకు సేవలు అందించాలని కోరారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మానవజాతి అభివృద్ధి ప్రతి దశలో ఇంజనీర్ల పాత్ర ఉందని, వైద్యరంగం, వ్యవసాయ రంగం, జాతీయ రక్షణ రంగం ఇలా ప్రతి రంగంలో ఇంజనీర్లు సాధించిన ప్రగతి, పరిశోధనలే ప్రపంచ అభివృద్ధికి కీలకంగా ఉన్నాయని ఇంజనీర్ల సేవలను కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయ ఇంజనీర్ల సేవలను ప్రశంసించి వారి కి అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నెరవేర్చాలని అన్నారు. రామకృష్ణ బిజీ కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ యువ ఇంజనీర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమాల్లో అతిథులుగా పాల్గొని ఇంజనీర్ల సేవలను కొనియాడిన డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు, రామకృష్ణ విద్యా సంస్థలు డైరెక్టర్ హేమంత్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ లను మూడు ఇంజనీర్ సంఘాల తరపున సత్కరించారు.

కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజనీర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి సచివాలయ ఇంజనీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సలహాదారు వంశీధర్, కోశాధికారి కరీముల్లా, పంచాయతీరాజ్ డిఇలు వహీద్, మన్మధ బాబు, అయాజ్ అహ్మద్, మల్లికార్జున, లక్ష్మీదేవి, నళిని, సుధాకర్ బాబు, రమణ, అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీనివాసులు, సుధీర్ కుమార్ రెడ్డి, వెంకటరాముడు, కమాల్ సాహెబ్, వెంకటరమణ, చెంచయ్య, జయన్న, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ సహదేవుడు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ కుమార్, రీజియన్ చైర్మన్ నిజాముద్దీన్, జోనల్ చైర్మన్ నాగరాజు, రవి ప్రకాష్ యూసుఫ్, జనార్దన్ , జిల్లా నలుమూలల నుండి వచ్చిన సచివాలయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం, టిడ్కో ఇల్లు అందేలా చర్యలు

ఆన్‌లైన్‌లో వచ్చిన ఇంటి పట్టాల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి: మంత్రి ఎన్ఎండీ ఫరూక్



నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)
నంద్యాల నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం, టిడ్కో ఇళ్ల కేటాయింపు జరిగేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాలలోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌లతో కలిసి నంద్యాల నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్ల కేటాయింపులపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో టిడ్కో ఇళ్ల కేటాయింపు, రిజిస్ట్రేషన్, ఖాళీగా ఉన్న ఇళ్ల వివరాలు తదితర అంశాలపై అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో ఇళ్లను గరిష్ట స్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న ఇళ్లను ఖాళీగా ఉంచకుండా అర్హత కలిగిన లబ్ధిదారులకు పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. నంద్యాల నియోజకవర్గంలో ఇంటి పట్టాల కోసం ఆన్‌లైన్‌లో దాదాపు 7,000 మంది దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలను నిర్ధారించాలని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన ఇంటి పట్టాలు మంజూరు చేసే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత, నిబంధనల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఇంటి స్థలాలు, టిడ్కో ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రయోజనం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల అర్హత నిర్ధారణ, తదుపరి కేటాయింపు ప్రక్రియను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ ఈఈ, టిడ్కో ఈఈ, నంద్యాల మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, నంద్యాల, నంద్యాల రూరల్, గోస్పాడు తహసీల్దార్లు, హౌసింగ్ ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల సహకారంతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి

స్థానిక అవసరాలు, ఆర్థిక వనరులు, అభివృద్ధి అవకాశాల ఆధారంగా విజన్ ప్లాన్ సిద్ధం చేయాలి

తలసరి ఆదాయం, జీడీపీ పెంపునకు రంగాల వారీగా కార్యాచరణ రూపొందించాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)
ప్రజాప్రతినిధుల సూచనలు, నియోజకవర్గ స్థానిక అవసరాలు, ఆర్థిక సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (విజన్ ప్లాన్) రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ల అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో సిపిఓ ప్రకాష్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఎల్డిఓలు, అన్ని నియోజకవర్గాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ స్థాయిలో తలసరి ఆదాయం, జీడీపీ పెంపునకు ఉన్న అవకాశాలను గుర్తించి, వ్యవసాయం, ఉద్యానవన, పరిశ్రమలు, ఎమ్మెస్ ఎంఈలు, సేవా, పర్యాటక రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్‌అ ధికారులకు ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఆర్థిక గణాంకాలను విశ్లేషించి, అభివృద్ధికి అత్యధికంగా దోహదపడే రంగాలను గుర్తించాలన్నారు. అధిక ఆదాయం వచ్చే ఉద్యానవన పంటలు, అంతర పంటలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ఎమ్మెస్ ఎం ఈలు, సూక్ష్మ పరిశ్రమలను ప్రోత్సహించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక వనరులు, ఉత్పత్తుల ఆధారంగా కొత్త ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సర్క్యూట్ టూరిజం, సేవా రంగం విస్తరణకు ఉన్న అవకాశాలను గుర్తించి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి విజయగాథలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. నియోజకవర్గం, మండలం, సబ్‌సెక్టార్ స్థాయిలో ఖచ్చితమైన డేటాబేస్‌ను రూపొందించి, దాని ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలను నిరంతరం సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెల ఎకనామిక్ రిపోర్ట్, మంత్లీ బులెటిన్ రూపొందించడంతో పాటు కేపిఐల డేటా ఎంట్రీ, విశ్లేషణను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, పి4 కార్యక్రమం పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, నియోజకవర్గానికి అవసరమైన కోర్ ఎజెండా, ప్రాధాన్యతా అంశాలపై దృష్టి సారించి, ఆమోదయోగ్యమైన ప్రతిపాదనలతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com